


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం · ద్వి భాషా దినపత్రిక


ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 187 | శనివారం 21 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 187 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 SATURDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


# అంతా బోగస్... తెలంగాణ బడ్జెట్‌పై స్పందించిన హరీశ్ రావు

హైదరాబాద్: బడ్జెట్‌పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని విమర్శించారు. అన్ని రంగాలకు మొండిచేయి చూపారని అన్నారు. ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండుసున్నా అని ఎద్దేవా చేశారు.అంకెల గారడీ, మాటల గారడీ తప్ప బడ్జెట్?లో ఏమీ లేదని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పరిస్థితి బాగా ఉందని చెబుతున్నారని, మరోవైపు మూడేళ్లు కాకుండానే మూడున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో స్కాంలు తప్ప స్కీములు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. మేడారం టెండర్లలో అవినీతి జరిగిందని స్వయంగా మంత్రి కుమార్తె



ఆరోపణలు చేశారని గుర్తుచేశారు.బడ్జెట్‌ను చూస్తుంటే ఇదో బోగస్ బడ్జెట్ అని అర్థమవుతోందని హరీశ్ రావు విమర్శించారు. గతంలో నిధులు కూడా ఖర్చు చేయని పథకాలకు మళ్లీ నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు, ఉద్యోగ కల్పనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి టెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదని అన్నారు. ఇది కాంగ్రెస్ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.వెనుక పిరాయింపు ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని భట్టి విక్రమార్క రాజ్యాంగ విలువల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పడిపోయిందని అన్నారు. క్యూర్, రేర్, ప్యూర్ పేరుతో హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని మండిపడ్డారు. కూల్చడాల మీద ఉన్న ప్రేమ నిర్మించడంపై లేదని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇది కుంభకోణాల పద్దు.. మహిళలు, రైతులను కాంగ్రెస్ నిలువునా ముంచింది: జగదీశ్ రెడ్డి

హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ముప్పేట దాడికి దిగింది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రజలందరినీ వంచించేలా ఉందని, అందరి చెవిలో పూలు పెట్టే ప్రయత్నాన్ని రేవంత్ సర్కార్ చేస్తోందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారని... ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. ఇది ఆడబిడ్డలను నట్టేట ముంచడం కాదా? అని ప్రశ్నించారు.రైతు భరోసాపై నమ్మక ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. కనీసం పాత పద్ధతిలో ఇవ్వాల్సిన రూ. 12 వేలు అయినా ఎప్పుడు ఇస్తారో కూడా బడ్జెట్‌లో స్పష్టత లేదని ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన ప్రతి మాట ఉత్తమాటగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులు, వికలాంగుల ఆశలపై కూడా ప్రభుత్వం నీళ్లు చల్లిందని జగదీశ్ రెడ్డి విమర్శించారు. “వృద్ధులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మౌనంగా ఉండటం దారుణం. నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ బడ్జెట్‌లో చిన్న కేటాయింపు కూడా లేదు” అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్ ప్రజల అభివృద్ధి కోసం కాదని, కేవలం కాంగ్రెస్ నేతలు కుంభకోణాలు చేసుకోవడానికే పనికొస్తుందని జగదీశ్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పక్కదారి



పట్టించేందుకే అంకెల గారడీ చేస్తున్నారని విమర్శించారు.

# విద్యావిధానంలో మార్పులు...

# ఇక టెన్త్ పరీక్షలు ఉండవు: రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ అరెస్టులు, సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారం, విద్యా విధానం అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడిన ఆయన, విద్యా విధానంలో కీలక మార్పులు తెస్తున్నామని స్పష్టం చేశారు. ఇక టెన్త్ పరీక్షలు ఉండవని చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే విధానం ఉంటుందని, దీనిని ముమ్మందు అమలుచేస్తామని అన్నారు. మూసీ ప్రక్షాళన ఆగదని, ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జగిత్యాలకు చెందిన తమ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వ్యవహారాన్ని టీపీసీసీ అధ్యక్షుడు, పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ చూసుకుంటారని తెలిపారు.అటు, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు కొనసాగుతాయని తెలిపారు. చట్టప్రకారమే ఈ దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు. విద్యావిధానంలో మార్పులు చేస్తున్నామని, ఇక పదో తరగతి బోర్డు పరీక్షలు ఉండబోవని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టులు ఏవని విపక్షాలు ప్రశ్నిస్తుండటంపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. విచారణ జరపకుండానే అరెస్టులు చేయలేం కదా అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావుకు సిద్దిపేటకు చెందిన చక్రధర్ కేసులోనే క్లీన్ చిట్ వచ్చిందని తెలిపారు.పదేళ్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లు చేసిన తప్పులకు చెవిలో పువ్వులు కాదని, వీపుపై బండలు పెట్టాలని అన్నారు. ఫార్ములా ఈ–రేసు కేసులో విచారణకు ఇటీవల కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఇప్పటికే అరవింద్ కుమార్‌ను సస్పెండ్ చేశామని అన్నారు.

# బడ్జెట్ లో కొత్త పథకాలు: వీరికి భారీగా లబ్ది - అమలు ముహూర్తం..!!

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో కొత్త పథకాలను ప్రకటించింది. సంక్షేమ రంగానికి అధిక మొత్తం లో నిధులు కేటాయించారు. కొత్తగా ప్రతీ కుటుంబానికి రూ 5 లక్షల భీమా సదుపాయం కల్పించే లా నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా కొత్తగా రానున్న ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల మేర కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నారు. ఇక.. విద్యార్థుల కోసం బడ్జెట్ లో రెండు పథకాలను భట్టి ప్రకటించారు. వీటి అమలు పైనా స్పష్టత ఇచ్చారు.తెలంగాణ బడ్జెట్ 2026–27 లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొత్త పథకాలను ప్రకటించారు. కొత్తగా రాష్ట్రంలోని అందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కు నిర్ణయించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా పథకం కింద భరోసా లభిస్తుంది. జూన్, 02, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకానికి బడ్జెట్?లో రూ.4 వేల కోట్ల మేర కేటాయింపు చూపించారు.అదే విధంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపాయాలతో ప్రత్యేక రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అన్ని వనరులతో కూడిన తెలగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయాలని భావిస్తున్నట్లు భట్టి బడ్జెట్? ప్రసంగంలో వెల్లడించారు. ప్రీ ప్రైమరీ నుంచి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు.అదే విధంగా జూన్ లో ప్రారంభం కానున్న కొత్త విద్యా సంవత్సరం నుంచి ప్రీ–ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందించనున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ అందిస్తారు. ఇక, అడ్వాన్స్?డ్? ట్రైనింగ్ సెంటర్?లలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు ప్రతినెల రూ. 2 వేల స్కాలర్?షిప్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని



అందించనున్నారు. ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు భట్టి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తించనుంది.

# అవినాశ్ రెడ్డి నటన ఆస్కార్ రేంజ్‌లో ఉంది: బీటెక్ రవి



అమరావతి:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్లీ సెగలు పుట్టిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్‌పై పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి నిప్పులు చెరిగారు. కడపలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అవినాశ్ రెడ్డి నటన చూస్తుంటే ఆస్కార్ అవార్డు ఇచ్చే రేంజ్‌లో ఉందని ఎద్దేవా చేశారు.వివేకా కుమార్తె సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహకరిస్తున్నారన్న అవినాశ్ వ్యాఖ్యలపై బీటెక్ రవి తీవ్రంగా స్పందించారు. “సునీతకు గనుక రాజకీయ కోరిక ఉంటే... ఈరోజు అవినాశ్ రెడ్డి కడప ఎంపీ అయ్యేవారు కాదు. ఆ స్థానంలో సునీతమ్మే ఎంపీగా ఉండేవారు. కేవలం తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలనే ఉద్దేశంతోనే ఆమె ఒంటరి పోరాటం చేస్తున్నారు తప్ప, ఇందులో రాజకీయాలు లేవు” అని స్పష్టం చేశారు.వివేకా హత్య జరిగిన సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను బీటెక్ రవి ఈ సందర్భంగా సూటిగా ప్రస్తావించారు. “స్పాట్ పెట్టింది మీరు. స్పాట్‌కు వెళ్లింది మీరు. అక్కడ దగ్గరుండి సాక్ష్యాధారాలను క్లీన్ చేయించింది కూడా మీరే” అంటూ అవినాశ్ రెడ్డిపై ఆరోపణలు గుప్పించారు. వివేకా కేసులో ఎన్ని డ్రామాలు ఆడినా, సాక్ష్యాలను తారుమారు చేసినా... చట్టం ముందు అవినాశ్ రెడ్డి దోషిగా నిలబడక తప్పదని, శిక్ష నుంచి ఆయన తప్పించుకోలేరని అన్నారు.

# ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్




అమరావతి:ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య “ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు” అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. “కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు” కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. “విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?” అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# ముప్పిడి అవినాశ్ రెడ్డికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఏ7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు భారీ ఊరటను కల్పించింది. ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్ లో ఉన్న ఆయనను ఇప్పటికే సిట్ మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించింది. ఈ విచారణలో ఆయన పలు విషయాలను వెల్లడించినట్టు సమాచారం. కేసులో ముప్పిడి అవినాశ్ రెడ్డి నగదు బదిలీలు, ఆర్థిక నియంత్రణలో కీలక పాత్ర పోషించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మద్యం కేసులో రాజ్ కెసిరెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అవినాశ్ రెడ్డి జైలు నుంచి బయటకు రానున్నారు. మరోవైపు, మద్యం విక్రయాల్లో జరిగిన అక్రమాలు, సిండికేట్ల ఏర్పాటు వెనుక ఉన్న అసలు శక్తులను బయటకు తీసేందుకు సిట్ తన విచారణను మరింత వేగవంతం చేసింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మోదీ జైత్రయాత్రకు తిరుగులేదా?

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు ప్రకటించారు. ఇప్పుడు అందరి ఆసక్తి ఎన్నికల రాష్ట్రాలలో ఘటనా ఘటనలపై ఉన్న. పార్లమెంటులో గత రెండు రోజులుగా సభా కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. గత సమావేశాల్లో సస్పెండ్ అయిన 8 మం ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేతకు ప్రభుత్వం, స్పీకర్ అంగీకరించడం ఉభయ పక్షాల మధ్య ఒక అవగాహన ఏర్పడిందనడానికి సూచిక. అయినా పార్లమెంటులో ఎంత హంగామా సృష్టించినా, లేక ప్రభుత్వం ఎంత మొండి వైఖరితో వ్యవహరించినా పాలక, ప్రతిపక్షాలు తమ బలాబలాలు ప్రజల కోర్టులో తేల్చుకోవాల్సిందే కదా! ప్రభుత్వంపై ప్రజాగ్రహం వెల్లువెత్తనంతవరకు, అది ఎన్నికల ఫలితాల్లో వ్యక్తం కానంతవరకూ పార్లమెంటును స్తంభింపచేయడం వల్ల ప్రయోజనముండదు. తనకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటు రెండు రోజుల పాటు చర్చించి తిరస్కరించిన తర్వాత స్పీకర్ ఓం బిర్లా తన సీటులో మళ్లీ కూర్చుని 'ఈ రెండు రోజులూ సభా సమయం వృథా అయిం..' అని వ్యాఖ్యానించారు. తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ప్రతిపక్షాలు ఓటింగ్‌కు కూడా సిద్ధపడకపోవడం ఆశ్చర్యకరం. ఓం బిర్లాను సభలో ఉన్న 233 మం ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారనే సందేశం వెళితే ఎంత బాగుండేది? బహుశా ప్రతిపక్షాలు సంఘటితంగా లేవనే అభిప్రాయం ప్రజల్లోకి వెళుతుందని విపక్షాల వారు భావించారేమో?! అవిశ్వాస తీర్మానంపై సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు సంతకం పెట్టకపోవడం గమనార్హం. అయినా ప్రతిపక్ష ధర్మాన్ని పాటించి వారూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మాట్లాడారు. ఓం బిర్లాపై పెట్టిన అవిశ్వాసంపై చర్చ జరగ్సా ఉండగా పశ్చిమాసియాపై చర్చించాలని పట్టుబట్టి సభను స్తంభింపచేయడం కూడా కాంగ్రెస్ తమ తీర్మానం విషయంలో సీరియస్‌గా లేదని, అందుకు కారణాలున్నాయని అర్థమవుతోం. అయినా వారి వ్యతిరేకత మోదీపైనే కానీ బిర్లాపై కాదు కదా! నిజానికి పార్లమెంటును వేకగా ఉపయోగించుకుని ప్రతిపక్షాలు తాము చెప్పదలుచుకున్న విషయాన్ని అద్భుతంగా వివరించి ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు అవకాశాలున్నాయి. గతంలో హీరేన్ ముఖర్జీ, ఇంద్రజిత్ గుప్తా, పీలూమోడీ, అటల్ బిహారీ వాజపేయి, జార్జి ఫెర్నాండెజ్, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు తదితరులు ప్రతిపక్షంలో ఉండగా చేసిన అద్భుత ప్రసంగాలే వారిని జాతీయ స్థాయి నాయకులుగా నిలిపాయి. వారితో పోలిస్తే రాహుల్‌గాంధీ ఇంకా పార్లమెంట్‌లో గొప్ప వక్తగా రాణించలేదనే చెప్పా. కాంగ్రెస్‌లో మంచి వక్తలు లేరని చెప్పలేము కానీ రాహుల్‌గాంధీ సభా ప్రతిపక్ష నాయకుడు అయినందున రాజకీయాలన్నీ ఆయన చుట్టూనే తిరుగుతాయి. సభలో మాట్లాడి లేచి నిలబడిన రెండు క్షణాలకే నర్వాణే అనో, ఎప్‌స్టీన్ అనో మొదలు పెట్టి కల్లోలం సృష్టించడం తన శైలిగా ఆయన నిరూపించుకుంటున్నారు. అదే అంశాన్ని ఒక ఉధృత ప్రసంగ ప్రవాహంలో భాగంగా చెప్పి సభ్యుల దృష్టినే కాదు, దేశాన్ని మెప్పించగల అవకాశాన్ని ఆయన కోల్పోతున్నారేమో అనిపిస్తోం. అదే ప్రియాంకాగాంధీ వాద్రా ఇప్పటి వరకూ మూడో, నాలుగో ప్రసంగాలే చేసినా అవి బహుళ చర్చనీయాంశాలయ్యాయి. 'నెహ్రూపై అన్ని విమర్శల్నీ ఒకేసారి చేయండి.. వాటిపై చర్చిద్దాం' అని ఆమె సవాలు విసిరిన తర్వాత పార్లమెంట్‌లో నెహ్రూపై అధికార పార్టీ విమర్శలు సద్దుమణిగాయి. ఓం బిర్లాపై పెట్టిన అవిశ్వాసంపై జరిగిన చర్చలో తృణమూల్ ఎంపీ, 33 ఏళ్ల సినీనటి సాయోనీ ఘోష్ అంత చక్కగా మాట్లాడి, బీజేపీ వైఖరిని ఎండగట్టగలరని ఎవరూ ఊహించలేదు. భారతీయ జనతా పార్టీ, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదృష్టమేమంటే, ప్రతిపక్షాలు అటు ఎన్నికల రంగంలో దీటుగా నిలబడలేక పోవడంతో పాటు ఇటు పార్లమెంట్ వేకను సరిగా ఉపయోగించుకోకపోవడమే. మోదీపై ధ్వజమెత్తేం దుకు ఎన్నో అంశాలు కనపడ్డా, కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు జనాన్ని అంతగా చేరుకోవడంలేదు. విచిత్రమేమంటే, భారతీయ జనతా పార్టీ అంత బలంగా లేని రాష్ట్రాల్లో కూడా మోదీ అత్యంత బలవంతుడని వాదించే మేధావులు కనపడుతున్నారు. ఉదాహరణకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బీజేపీ అంత బలంగా లేదు. అయినా ఈ ప్రాంతాలకు చెంన ఇద్దరు వ్యక్తులు పనిమిషాలు మాట్లాడుకుంటే చాలు ఆ మాటా మంతీలో మోదీ పేరు పదే పదే ప్రస్తావనకు వస్తోం. మోదీ బలాన్ని ఆయన కంటే ఎక్కువగా ఊహించేవారు పెరిగిపోతున్నారు. 'నన్ను విమర్శించినా నేరమే, విస్మరించినా నేరమే' అని గతంలో జర్మనీకి చెందిన ఒక నాయకుడు అన్నారట! ఈ పరిస్థితే జమిలి ఎన్నికలవైపు మోదీ దృష్టి మళ్లించేందుకు కారణమవుతోం. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వస్తే కర్ణాటకలో 2023లో ఓడిపోయిన తర్వాత బీజేపీ ఇప్పటి వరకూ కోలుకోలేదు. అంతర్గత కుమ్ములాటలతో పార్టీ సతమతమవుతోం. రాజకీయాల్లో యడ్యూరప్ప 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. అయినా రాజకీయాల నుంచి వైదొలిగేందుకు సిద్ధంగా లేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. మోదీ అనంతరం ఎవరు అధినేత అవుతారో జాతీయ స్థాయిలో అయోమయం నెలకొన్నట్లే కర్ణాటకలో యడ్యూరప్ప అనంతరం ఎవరు నాయకత్వం వహిస్తారో చెప్పలేని పరిస్థితి ఉన్న. వచ్చే ఎన్నికల నాటికి కర్ణాటకలో బీజేపీ బలోపేతం అవుతుందా లేదా అన్నది ఆ పార్టీ నేతలే చెప్పలేరు. తెలంగాణలో బీజేపీ మూడో స్థానం నుంచి పైకి ఎదగడానికి నానా కష్టాలు పడుతోందని అందరికీ తెలుసు. అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న కేరళలో బీజేపీ ఎంతశాతం ఓట్లు పెంచుకుంటుందో, కనీసం పది సీట్లు అయినా సాధిస్తుందో లేదో చెప్పడం సులభం కాదు. ఇక తమిళనాడులో బీజేపీ ఎంత అయోమయంలో ఉన్నదో ఆ పార్టీ విన్యాసాలే చెబుతున్నాయి. అన్నాడీఎంకేను విడగొట్టినా, అన్నామలైని ప్రోత్సహించినా బీజేపీ పుంజుకోలేదు. చివరకు మళ్లీ అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకుని ఆ పార్టీ ఇచ్చే సీట్లపై ఆధారపడడం, చివరకు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన సినీనటుడు విజయ్‌ను ఉపముఖ్యమంత్రి చేస్తామని ప్రలోభపెట్టడం వంటి విన్యాసాలు బీజేపీ చేయక తప్పడం లేదు. ఉత్తరాది రాష్ట్రాలలో ఎంత విస్తరించినా దక్షిణాది ప్రజలు బీజేపీని ఇంకా అక్కున చేర్చుకోలేదు. అక్కున చేర్చుకుని, శాలువాలు కప్పుతోంది నేతలే కానీ ప్రజలు కాదు! బీజేపీ జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న వ్యూహం స్థూలంగా హిందూ ఓట్లను సంఘటితం చేయడం, జాతీయవాదం పేరుతో రాజకీయాలు సాగించడం, మోదీని బలమైన నాయకుడుగా చిత్రించడం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో హిందూత్వ రాజకీయాలు ఉత్తరాదిలోనూ, పశ్చిమ భారతంలోనూ ఉన్నంత బలంగా లేవు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నెలకొన్న పరిస్థితే ఈ రాష్ట్రాల్లోనూ ఉన్న. జాతీయవాదం కంటే భిన్నంగా ఉప జాతీయవాదం ఈ రాష్ట్రాల్లో చాపకింద నీరులాగా ఉన్నదని చెప్పవచ్చు. అందువల్ల భారతీయ జనతా పార్టీ తరహా రాజకీయాలు ఈ రాష్ట్రాల్లో సఫలీకృతమయ్యేలా చేసుకోవడమే ఆ పార్టీకి, మోదీకి అగ్ని పరీక్ష. కాంగ్రెస్‌తో పోరాడినంత సులభంగా కాంగ్రెసేతర పార్టీలు, ప్రాంతీయ శక్తులతో తలపడడం సులభం కాదని బీజేపీకి తెలియని కాదు. అంతేకాదు, బీజేపీ గెలిచిన రాష్ట్రాల్లో ఏ అనామకుడిని ముఖ్యమంత్రిగా నిర్ణయించినా ఆ పార్టీ నేతలు, ప్రజలు భరించారు. ఆ పరిస్థితి ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో లేదు. బీజేపీ అధ్యక్షుడుగా ఆద్వాణీ ఉన్నప్పుడు మోదీతో సహా ప్రతి రాష్ట్రంలోనూ బలమైన నాయకత్వాలను సృష్టించారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సాయం

రాయల్ జర్నలిజం (చీరాల) మార్చి 20:
చీరాల పట్టణ పరిధిలోని గొల్లపాలెం సచివాలయానికి సమీపంలో కుందేరు వెంబడి తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్న నక్కల కులస్తుల కుటుంబాల కు చెందిన ఏడు కుటుంబాలు గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయాయి. ఈ సమాచారం అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చి అత్యవసర సహాయ చర్యలు చేపట్టిందని, బాధిత కుటుంబాలకు అవసరమైన 40 రకాల వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టా, పెద్ద సైజు దుప్పట పంపిణీ చేయడం జరిగిందని చైర్మన్ శ్రీ బూదరాజు శశి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధి బృందం స్వయంగా బాధిత కుటుంబాలతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోవడం తో పాటు, విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం రెడ్ క్రాస్ బాధ్యత గా భావిస్తుందని, భవిష్యత్తు లో కూడా అవసరమైతే మరింత సహాయం అందించేందుకు రెడ్ క్రాస్ సిద్ధంగా ఉంటుందని వెల్లడించారు. ప్రమాద సమాచారాన్ని అందించిన భగవాన్ దాస్ ను రెడ్ క్రాస్ అభినందిస్తూ, ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే రెడ్ క్రాస్ కు తెలియచేయడం ద్వారా బాధిత కుటుంబాలకు తక్షణమే ఆదుకోవడానికి సహకరించినట్లు ఉంటుందని జిల్లా చైర్మన్ శ్రీ నారాయణ భట్టు తెలిపారు. ఈసందర్భంగా ప్రమాద సమాచారం అందచేసిన వెంటనే అగ్ని బాధిత కుటుంబాలకు సహాయం




అందచేసినందుకు రెడ్ క్రాస్ సంస్థకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ చీరాల కార్యదర్శి జి. ఏ. వి. ప్రసాద్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ శ్రీ మన్నారాయణ, డి.బి.ఆర్.సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులతో రండి..!



రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 20 :జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిపై కలెక్టర్ మరింత దృష్టి వచ్చేనెలలో పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహణ జిల్లాలో పారిశ్రామిక ప్రగతిని మరింత ముందుకు తీసుకువెళ్లడంపై కలెక్టర్ .పి.రాజాబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ దిశగా పెట్టుబడిదారులతో ప్రత్యేకముగా వచ్చే నెలలో సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో పారిశ్రామిక పురోగతిపై శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు జిల్లాలో 10 పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు వచ్చిన పెట్టుబడిదారుల కోసం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్రస్థాయి పెట్టుబడిదారుల బోర్డు సమావేశంలో జిల్లాలో మూడు పరిశ్రమలు పెట్టేందుకు ఆసక్తి చూపించిన పారిశ్రామికవేత్తల కోసం తీసుకుంటున్న చర్యలు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యల పురోగతిపై ఈ సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. వీటితోపాటు జిల్లాలో విస్తారంగా ఉన్న భూములను పారిశ్రామిక అభివృద్ధి కోసం ఉపయోగించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక భూముల విషయంలో రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన పారిశ్రామిక ప్లాట్ల గురించి పెట్టుబడుదారులకు, పారిశ్రామిక సంఘాలకు చెప్పాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాల గురించి వారికి వివరించేలా వచ్చే నెలలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని చెప్పారు. ఈ దిశగా ఇప్పటినుంచే దృష్టి సారించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన డా. గొట్టిపాటి లక్ష్మీ

రాయల్ జర్నలిజం ( దర్శి)మార్చి 20 : దర్శి పట్టణం, అద్దంకి రోడ్ లోని గురుకుల పాఠశాలను శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ.... మధ్యాహ్న భోజన పథకం లో ప్రభుత్వం అందిస్తున్న భోజనం నాణ్యత.. రుచి... సరఫరా..., తాగునీటి వసతి..., ఇతర సౌకర్యాలు మరియు పాఠశాలలో ఉన్న సమస్యలపై విద్య ర్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగాలేకపోతే ముందు తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఆ తర్వాత భోజనం నాణ్యతపై లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలుతెలుసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. మన కూటమి ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం... పోషకాహారం... పట్ల అత్యంత ప్రాధాన్యతరిస్తూ పాఠశాలల్లో భోజన పథకం అమలు పరిశీలించేందుకు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆదేశానుసారం ప్రజల ప్రతినిధిగా పాఠశాలకు విచ్చేసి పరిస్థితులను తెలుసుకున్నామని ఆమె తెలిపారు. అలాగే విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి అభ్యాసం, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, విద్యాబోధన విధానాన్ని కూడా పరిశీలించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల పరిశుభ్రత... తాగునీరు... తదితర




అంశాలపై శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపకులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, కౌన్సిలర్ ఇత్తడి సినీత - దినకర్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు రంజన్ పర్వదినం ప్రతిక : ఎం ఎల్ ఎ . డా. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 20 :
ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు దర్శి మీూా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రంజాన్ పర్వదినం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ముస్లిం సోదర, సోదరీమణులకు దర్శి ఎం ఎల్ ఎ ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి



రాయల్ జర్నలిజం ( మీర్జాపేట) మార్చి 20 : అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలంలోని మీర్జాపేట గ్రామం లో ఏర్పాటుచేసిన " రైతన్న మీకోసం ' కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతను బట్టి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్ని కష్టాలు ఉన్న ఎంత లోటు బడ్జెట్ ఉన్న రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తొమ్మిది లక్షల కోట్ల లోటు బడ్జెట్ సరిజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గత ఐదేళు అభివృద్ధిని మరిచి పాలన చేసిన వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం హేయమన్నారు. జిల్లా ఎందుకు అని వైసిపి నాయకులు మాట్లాడుతున్న మాటలను ఆయన ఖండించారు. జిల్లా అభివృద్ధి ఏమిటో ముందు ముందు తెలుస్తుందన్నారు. మార్కాపురం హార్టికల్చర్ హబ్ గా తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న యువత ప్రతి గ్రామంలో పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతు తెలపాలని అన్నారు . రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు లోకేష్ , పవన్ కళ్యాణ్ లకు మనందరం అండగా నిలవాలన్నారు ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ ముందుకు దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అన్ని శాఖల అధికారులు, తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, మీర్జా పేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఆకస్మిక తనిఖీ



ఈ పత్రం 20.03.2026న జిల్లా కలెక్టర్ శ్రీమతి +. విద్యాధరి, ఐ.ఏ.ఎస్. గారి ఆధ్వర్యంలో, జిల్లా సివిల్ సప్లై అధికారి భాస్కరరావు సమక్షాన్న జరిగిన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో వీ/ం రఘురామ్ గ్యాస్ ఏజెన్సీ (వూ) మరియు మెస్సర్స్ అప్లాండ్ గ్యాస్ ఏజెన్సీ (వూ) యొక్క గోదాములను పరిశీలించారు.

ప్రధాన అంశాలు:1. రఘురామ్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీలో వినియోగదారులకు సిలిండర్లు అందుతున్నాయా అనే విషయాన్ని మరియు గ్యాస్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పరిశీలించారు. ఆన్‌లైన్ కంప్యూటర్ రికార్డులను క్షుణంగా పరిశీలించి, ఏజెన్సీ నిర్వహణను సమీక్షించారు.

2. అప్లాండ్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో ఎల్‌పిజి సిలిండర్ల నిల్వలు, భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ, సరఫరా విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. సిలిండర్ల నిల్వలో భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు.

3. జాయింట్ కలెక్టర్ గారు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు గ్యాస్ పంపిణీపై వెచ్చని ప్రభుత్వ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు.

4. గ్యాస్ వినియోగదారులకు తెలియజేయవలసినది ఏమనగా వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మరియు గృహ వినియోగమునకు సంబంధించిన వంట గ్యాస్ పంపిణీకి ఎటువంటి ఆటంకము లేకుండా సరఫరా చేయుటకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ తనిఖీ యొక్క ఉద్దేశం గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత మరియు భద్రతను మెరుగుపరచడం.

# 10,060 ప్రభుత్వ పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదుదలపైన హర్షం

నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం 10,060 ప్రభుత్వ పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదుదలపైన హర్షం వ్యక్తం చేస్తూ నిరుద్యోగ జె.ఎ.సి నాయకులతో కలిసి శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు గారు , జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ నిరుద్యోగ సంఘాల నాయకులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. యువనేత నారా లోకేష్ గారికి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా టిడిపి అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల నిరుద్యోగ యువతకు నిజమైన ఉగాది పండుగ అన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు.. యువతకు భవిష్యత్తును కల్పిస్తున్నారు..కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పట్ల యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు..జగన్ రెడ్డి తన పాలనలో గంజాయి, మద్యం సరఫరా ద్వారా యువత భవిష్యత్తును నాశనం చేసాడు..తన జీవితాన్ని తన చేతుల్తోనే నాశనం చేసుకునేలా జగన్ రెడ్డి యువతను తయారుచేసాడు.. జగన్ రెడ్డి తన నేర రాజకీయ సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడం కోసం యువతను నిర్వీర్యం చేస్తున్నాడు..జగన్ క్రిమినల్ కాబట్టి నేరగాళ్ళను తయారుచేసాడు.. లోకేష్ క్రియేటర్ కాబట్టి యువతకు ఉద్యోగాలను సృష్టిస్తున్నారు.. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని నారా లోకేష్ గారు మాటిచ్చారు... ఆ మాటకు కట్టుబడి ఉద్యోగ కల్పన చేస్తున్నారు..వైసీపీ నాయకులకు ఉద్యోగాలు కల్పించామని చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. గత వైసీపీ హయాంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీని జగన్ తుంగలో తొక్కి నిరుద్యోగుల జీవితాన్ని నాశనం చేశారు...కూటమి ప్రభుత్వం రాగనే 6లక్షల పైచిలుకు ఉద్యోగాలు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఇప్పటికే విడుదల చేసిందని అన్నారు..యువతకు బంగారు భవిష్యత్తును కల్పిస్తున్న చంద్రబాబు గారికి, నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు..గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూగత వైకాపా ప్రభుత్వం 2.30 లక్షల ఉద్యోగాలు ప్రభుత్వంలో కాళిగా ఉన్నాయి అధికారమిస్తే భర్తీ చేస్తామని దొంగ హామీలిచ్చి ఎపి నిరుద్యోగ యువతను మోసం చేశాడన్నారు.. ఆనాడు ఉద్యోగాల కోసం పోరాడిన యువత, విద్యార్థులపైన అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేసాడన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే మెగా డిఎస్సి నిర్వహించి టీచర్ పోస్టులు. తరువాత కానిస్టేబుల్ పోస్టులు వివిద విభాగాల్లో మొత్తంగా 6,28,347 ఉద్యోగాలు కల్పించి యువజన విద్యార్థి లోక పక్షపాతిగా యువనేత నారా లోకేష్ నిలిచారని కొనియాడారు. ఈ ఉగాదికి 10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండరు విడుదల చేసి "జాబు రావాలంటే - బాబు రావాలి" అనే నినాదాన్ని మరోసారి బలోపేతం చేసారని నిరుద్యోగ సంఘాలతో కలిసి హర్షం వ్యక్తం చేసారు. ఎపి యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేర్చటమే ధ్యేయంగా యువనేత నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు..రానున్న 3 సంవత్సరాలలో



ఇచ్చిన హామీ నెరవేర్చి ఏపి యువతకు ఉద్యోగభద్రత కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసారు.నిరుద్యోగ జెఏసి నేతలు విప్పర్ల సాగర్ ,కాటూరి గోపి మాట్లాడుతూ గతంలో ఉద్యోగాలు కోసం పోరాడితే అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వం నియామక పత్రాలిచ్చి గౌరవించటం సంతోషదాయకమని ఆనందం వ్యక్తం చేసారు. ఒక పక్క మెగా డిఎస్సి, కానిస్టేబుల్ పోస్టులు భర్తీతో పాటు మరోసారి 10060 పోస్టులతో ఉగాదికి జాబ్ కేలండర్ విడుదలచేసి నూతన అధ్యాయానికి తెర తీసారని అన్నారు. ఉద్యోగాల నియామకాల్లో కూడా పూర్తిగా పారదర్శకంగా రాత పరీక్ష ఎప్పుడు, ఇంటర్వ్యూ ఎప్పుడు నియామక పత్రం ఎప్పుడు ఇచ్చేది స్పష్టతగా తెలియజేస్తూ పారదర్శక విదానం వలన నిరుద్యోగుల ఆందోళనను దూరం చేయటం నైపుణ్యానికి పెద్ద పీట వేస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు.అనంతరం కూటమి ప్రభుత్వానికి నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్లకార్డులు విడుదల చేసి నిరుద్యోగ జెఏసి నేతలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, రాష్ట్ర నూర్ బాషా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షుకూర్, చిట్టెం సింధు, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండెపు శేఖర్ బాబు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మాచవరపు దాసు, తెలుగుయువత నేతలు బుల్లా కుమార్ బాబు, యస్వంత్, నిరుద్యోగ జెఏసి నేతలు శివకృష్ణ,ఆంజనేయులు ,ఆనందరావు ,మనోహర్, శ్రీనివాస్ ,సెబాస్టియన్, కరీం, వసంతరావు, నారాయణ, మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం వ్యక్తంచేసిన రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు

రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా 10,060 పోస్టుల భర్తీకి ఉద్యోగాల పండుగను ప్రకటించిన విద్యా-ఐటీ- ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గారికి ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకటించిన మొత్తం ఉద్యోగాలను 4 విడతల్లో భర్తీ చేసేలా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పై వారు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువ గళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకిచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది ఉగాదినాడు జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేష్ విడుదల చేస్తామనడం సంతోషదాయకమన్నారు. ఒకపక్క ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తూనే-మరో పక్క



ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్న లోకేష్ కు హ్యాట్సాఫ్ అన్నారు. భర్తీ చేస్తామన్న 10,060 ఉద్యోగాలకు నోటిఫికేషన్ల తేదీలు పోస్టులు భర్తీ తో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో,ప్రభుత్వ ఉద్యోగ ఆశావ హుల ఆనందానికి అవధులు లేవన్నారు.మే 15న,ఉన్నత విద్యా శాఖకు చెందిన 1500 విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టులకు, ఆగస్టు 15న, 91 గ్రూప్-1పోస్టులు- హోం శాఖలో 2,778, ఇతర శాఖల్లో 928 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. అలాగే సెప్టెంబర్ 15న,750 గ్రూప్-2- 503 ఏఈఈ - ఇతరత్రా 506 పోస్టులకు మరియు అక్టోబర్ 15న,పాఠశాల- ఇంటర్మీడియట్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని తెలియజేశారు. మరియు విద్యుత్ శాఖలో ఖాళీ గా ఉన్న పోస్టులు 1711 జూనియర్ లైన్మెన్ 800 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మరియు 7142 పోస్టులు వివిధ కేటగిరీలో భర్తీ చేయాలని మరియు క్షేత్రస్థాయిలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు ..

# విలువ ఆధారిత వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం"... మాజీ ఎమ్మెల్యే పిల్లి....



కాకినాడ

రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు. కొవ్వాడ, రేపూరు గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ఆయన రైతులతో సమావేశమై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు "రైతన్నా... మీ కోసం" కరపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల ఆదాయం పెంపు, పంటల భద్రత, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందన్నారు. రైతు భరోసా, పంట బీమా, ప్రకృతి విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ వంటి పథకాల ద్వారా రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు.పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటూ వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయడానికి ఫార్మర్ యాప్ (ఏపీఏఐఎంఎస్ 2.0) ద్వారా పంటల నమోదు, సబ్సిడీలు, వివిధ సేవలను సులభంగా అందించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు.అలాగే నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రైతు కేవలం ఉత్పత్తిదారుడిగానే కాకుండా విలువను సృష్టించే భాగస్వామిగా మారేలా ప్రాసెసింగ్, నిల్వ, విలువ ఆధారిత ఉత్పత్తుల రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి సాధ్యమని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత లక్ష్య సాధనలో రైతు సంక్షేమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, అలాగే పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని తెలిపారు .కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాలయంలో పాలరాతి శిల్ప విగ్రహాల ప్రతిష్ట ....

కాకినాడ

కాకినాడ నగరంలోని జగన్నాథపురం అచంట వారి వీధిలో పునఃనిర్మాణం చేసిన సీతారామాలయంలో నూతన విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ అన్నపూర్ణ దంపతులు ప్రధాన పాత్ర పోషిస్తూ, సీతారామ లక్ష్మణ హనుమంతుల పాలరాతి శిల్ప విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉన్న తలాటం హరీష్, ఆధ్యాత్మిక సేవలో భాగంగా ఈ విగ్రహాలను బహూకరించడం విశేషంగా నిలిచింది.ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ యాగక్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం విగ్రహదాతలు తలాటం హరీష్ అన్నపూర్ణ దంపతులు మంత్రప్రతిష్ఠను పూర్తి చేశారు. సీతారామ లక్ష్మణ హనుమంత విగ్రహాలతో పాటు శిఖర ప్రతిష్ఠను కూడా ఘనంగా నిర్వహించారు.శిఖర ప్రతిష్ఠ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శిఖరానికి బూరెలు సమర్పించారు. బూరెలను పొందేందుకు భక్తులు ఉత్సాహంగా పోటీ పడటం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోమాత దర్శనంతో ప్రారంభమైన ఈ మహోత్సవంలో అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.యాగక్రతువుల ముగింపులో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య తలాటం హరీష్ అన్నపూర్ణ దంపతులు మహాపూర్ణాహూతిని అగ్నిహోత్రునికి సమర్పించారు. ఈ సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజు, ఇదే ముహూర్తంలో



ఈ విగ్రహాల ప్రతిష్ఠ జరగడం తన పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు పినిశెట్టి సురేష్ మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా పాలరాతి శిల్ప విగ్రహాలను బహూకరించిన తలాటం హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బల బుజ్జి, కంచర్ల రమేష్, సత్యనారాయణ, గుబ్బల కృష్ణతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మొత్తంగా, ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా హిందూ ధర్మరక్షణకు కట్టుబడి ఉన్న సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పిందనీ స్థానిక భక్తులు పేర్కొన్నారు.

# తన బర్రె ను భర్త అన్నే చంపేశారని జీవనాధారం కోల్పోయానని వేదన తో సైదాపురం పోలీస్ స్టేషన్ కు వెళితే ఎస్ ఐ క్రాంతి కుమార్ నిర్లక్ష్య సమాధానం తో బాధితురాలు దొంగల మల్లేశ్వరి గడ్డి మందు తో ఆత్మ హత్య యత్నం

నెల్లూరు - సైదాపురం, మార్చి 20,

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం రాగన రామాపురం కు చెందిన దొంగల శ్రీను వాసులు తన తమ్ముడు దొంగల వెంట్రావు బార్య మహేశ్వరి ని తన అంగాలు చూపిస్తూ దుర్భాషలాడటం పాటు బర్రెను చంపుతానని బెదిరించడం తో తోటలో బర్రెను తొలి ఇంటికి వెళ్ళి తిరిగి వచ్చేసరికి బర్రె ను కర్రతో కొట్టి నట్లు చంపేసినట్లు ఉండటం తో స్థానిక పోలీస్ స్టేషన్ లో దొంగల శ్రీనివాసులు పై మరదలు మహేశ్వరి స్థానిక ఎస్ ఐ క్రాంతికుమార్ కు పిర్యాదు చేసిన ఇప్పటి కి ఆయన స్పందించక పోవడంతో ఎస్ ఐ బర్రె మృత దేహం వుంటుంది మేము బిజి రెండు రోజులు అయిన వస్తాం పో అంటూ అనటంతో మనస్తాపానికి గురైన మహేశ్వరి తన బర్రె మృతి తో జీవనాధారం కోల్పోయానని గడ్డి మందు తాగి బలవన్మరణం కు పాల్పడి గూడూరు ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఉంది. ఆమె కు విషమం గా వుండటం తో నెల్లూరు కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.సైదాపురం ఎస్ ఐ క్రాంతి కుమార్ సకాలం లో స్పందించి ఉంటే ఆ వివాహిత మహేశ్వరి ఈ బలవన్మరణం కు పాల్పడే ది కాదు.

# కొండేలపేటలో డ్రైనేజ్ సమస్యపై కమిషనర్ తనిఖీ -- త్వరితగతిన పరిష్కారానికి హామీ....

కాకినాడ,నగరంలోని కొండేలపేట ప్రాంతంలో ప్రధాన డ్రైనేజ్ అవుట్‌లెట్ మూసుకుపోవడంతో ఏర్పడిన సమస్యపై నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ స్వయంగా స్పందించి స్థల పరిశీలన చేపట్టారు. సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా అంచనా వేసిన ఆయన, వెంటనే అవుట్‌లెట్‌ను శుభ్రపరిచి నీటి నిల్వలను తొలగించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.శుక్రవారం ఉదయం ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులోని కొండేలపేట ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, పారిశుద్ధ్య పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రహదారులపై పశువులను కట్టివేయడం





గమనించి, వాటిని వెంటనే తొలగించాలని శానిటేషన్ విభాగ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.డ్రైనేజ్ వ్యవస్థ పనితీరును పరిశీలిస్తూ, ఎక్కడైనా అవరోధాలు లేదా లోపాలు ఉంటే ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం కీలకమని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో, నగరాభివృద్ధికి అవసరమైన ఆస్తిపన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల పై దేశం పార్టీ నాయకులు హర్షం..

కాకినాడ

జాబ్ క్యాలెండర్ ప్రకటన ద్వారా యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలనే తన చిత్తశుద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా చాటుకున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా తెలిపారు. కూటమి ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే 6.28 లక్షల మందికి ఉపాధి కల్పించిందని, నోటిఫికేషన్ నుంచి నియామకం వరకు పారదర్శక విధానంతో నిరుద్యోగులకు భరోసా ఇస్తోందన్నారు. విద్య, పోలీసు తదితర విభాగాల్లో వేలాది ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇదే సమయంలో అనకాపల్లి జిల్లాలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రలో పరిశ్రమలు పెరిగి





సుమారు 55 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

## ఏపీలో రంజాన్ సెలవు మారింది.. పదోతరగతి ఇంగ్లీష్ పరీక్ష తేదీ మార్పు



అమరావతి :గురువారం నెలవంక కనిపించలేదు.. ఈ క్రమంలో శుక్రవారం కూడా రంజాన్ ఉపవాస దీక్షలు కొనసాగనున్నాయి. దీంతో రంజాన్‌ను (ఈద్-ఉల్-ఫితర్)ను శనివారం (21న) జరుపుకోనున్నారు. దీంతో ఏపీ ప్రభుత్వం 20న ప్రకటించిన సెలవు దినాన్ని 21కి మార్చేసింది. రంజాన్ సెలవు మారడంతో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ కూడా మార్పులు చేశారు. మార్చి 21న జరగాల్సిన ఇంగ్లీష్ పరీక్షను ఏప్రిల్ 2వ తేదీన నిర్వహిస్తారు.ఆంధ్రప్రదేశ్‌లో రంజాన్ సెలవు మారింది. ఈ నెల 21న ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) సందర్భంగా సాధారణ సెలవు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వం గురువారం అర్ధరాత్రి తర్వాత ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఏపీ ప్రభుత్వం ముందుగా జారీ చేసిన సాధారణ సెలవుల జాబితా ప్రకారం.. ఈ నెల 20వ తేదీన రంజాన్ సెలవుగా ప్రకటించారు. అయితే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో నుంచి.. నెల వంక దర్శనం ఆధారంగా రంజాన్ పండగ శనివారం వస్తుందని ప్రభుత్వానికి లేఖ అందింది. ఈ క్రమంలోఈ నెల 20 బదులు 21వ తేదీ సాధారణ సెలవుగా ప్రకటిస్తూ సీఎస్ జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.రంజాన్ సెలవు మారడంతో.. పదోతరగతి పరీక్షల షెడ్యూల్‌లో మార్పు చేశారు. ఈ నెల 21న (శనివారం) నిర్వహించాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేశారు. వాస్తవానికి ప్రభుత్వ పరీక్షల విభాగం ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఇంగ్లీష్ పరీక్ష శుక్రవారం (ఈ నెల 20న) జరగాల్సి ఉంది. అయితే ఈ నెల 20వ తేదీన రంజాన్ సెలవుగా నిర్ణయించారు.. దీంతో ఇంగ్లీష్ పరీక్షను ఈ నెల 21న నిర్వహించాలని నిర్ణయించారు. అయితే తాజాగా రంజాన్ సెలవు శనివారానికి (ఈ నెల 21కు) మారడంతో ఇంగ్లీష్ పరీక్షను అన్ని పరీక్షలు ముగిసిన తర్వాత ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించనున్నారు. ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయంతో.. శు క్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు యథావిధిగా పనిచేయనున్నాయి.'రంజాన్ ఈ నెల 21న నిర్వహించాలని నిర్ణయించారు.. ఈ కారణంగా శనివారం జరగాల్సిన పరీక్షలు రీషెడ్యూల్ చేశారు. ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పరీక్షను ఈ నెల 21 తేదీన కాకుండా ఈ నెల 25వ తేదీ నిర్వహిస్తారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి ఇంగ్లీష్ పరీక్షను కూడా ఈ నెల 21న కాకుండా ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేశాము. మిగిలిన పరీక్షలు ఆయా షెడరీ?ల్‌ను బట్టి మార్పులు చేసి నిర్వహిస్తారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు ఈ మార్పును గమనించాలి' అని మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## కొత్తగా 2 లక్షల మందికి చేయూత పెన్షన్లు.. డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్ 2026-27లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 2 లక్షల మందికి 'చేయూత' పింఛన్లను మంజూరు చేసింది. అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేసి, ఈ ఏడాది నుంచే పింఛన్ల పంపిణీకి నిధులు కేటాయించినట్లు భట్టి తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా చాలా ఏళ్లుగా పెన్షన్ల కోసం నిరీక్షిస్తున్న అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత లభించనుంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు తీపి కబురు అందించింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ ప్రసంగంలో భాగంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా మరో 2 లక్షల మందికి 'చేయూత' పింఛన్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. గత కొంతకాలంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఈ నిర్ణయంతో ఊరట లభించినట్లయింది.సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క వెల్లడించారు. బడ్జెట్‌లో అంకెలకు పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో సామాన్యుడికి లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా నిధుల కేటాయింపులు జరిగాయని వివరించారు. ఈ కొత్త పింఛన్ల పంపిణీకి ఎటువంటి ఆటంకాలు కలగకుండా బడ్జెట్‌లో భారీగా నిధులను కేటాయించామన్నారు. ఇప్పటికే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు గ్రామ, వార్డు స్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలని తపిస్తోందని.. ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయని తాము ఆశిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ.. అర్హులందరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పింఛన్ లబ్ధిదారులకు తోడుగా.. కొత్తగా 2 లక్షల మందికి ఫించన్లు ఇస్తామన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర చేతివృత్తుల వారు ఈ 'చేయూత' పథకం ద్వారా ఆర్థిక భరోసా పొందనున్నట్లు చెప్పారు.ఈ ఏడాది మట్నొత్తం రూ.3,24,234 లక్షల కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,34,406 లక్షల కోట్లు కాగా.. మూలదన వ్యయం రూ. 47, 267 వేల కోట్లుగా వెల్లడించారు.. కీలక శాఖలకు ప్రాధాన్యం ఇస్తూ అధికంగా నిధులను కేటాయించారు.

## తిరుమల శ్రీవారికి భారీ విరాళాలు.. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు భక్తులు పెద్ద మనసుతో



అమరావతి :తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు విరాళాలు కూడా అందిస్తుంటారు. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు భక్తులు టీటీడీకి విరాళాలు అందించారు. మొత్తం రూ.37.55లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా దాతల్ని టీటీడీ అభినందించింది. ఇటు ఉగాది సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో ఆస్థానం నిర్వహించారు. అలాగే తిరుమలలోని నాదనీరజనం వేదికపై గురువారం సాయంత్రం స్వర సంగమం కార్యక్రమం కూడా నిర్వహించింది టీటీడీ.తిరుమల శ్రీవారిని దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు ప్రతి రోజూ దర్శించుకుంటారు.. అనంతరం స్వామివారికి తమకు తోచిన విధంగా విరాళాలు, కానుకల్ని అందజేస్తుంటారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తుంటారు. తాజాగా మరో ఇద్దరు భక్తులు భారీ విరాళాలను అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు మధుశేషు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు గురువారం రూ.12.55 లక్షలు విరాళంగా అందించారు. అంతేకాదు హైదరాబాద్‌కు చెందిన ఆలపాటి సత్యదేవ్ టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ.5 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల తరఫున టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవి చంద్రకు విరాళం డీడీలను అందజేశారు.మరోవైపు టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన మరో భక్తుడు భారీ విరాళం అందించారు.. టీటీడీ ట్రస్టులకు రూ. 20 లక్షల విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన సృజన్ జ్యూవెలరీ అధినేత రవికుమార్ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని మర్యాదపూర్వకంగా కలసి విరాళాన్ని సమర్పించారు. తిరుమల శ్రీవారి భక్తులకు అన్నప్రసాద సేవలను విస్తరించే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ. 10 లక్షలు.. అలాగే అవసరమైన వారికి ప్రాణదాన సేవలు అందించే ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు మరో రూ. 10 లక్షలను విరాళంగా ఇచ్చారు. భక్తిశ్రద్ధలతో విరాళం అందించిన దాతను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల నాదనీరజనం వేదికపై గురువారం సాయంత్రం నిర్వహించిన "స్వరసంగమం" భక్తి సంగీత కార్యక్రమం భక్తులను సంగీత తరంగాల్లో ముంచెత్తింది. "స్వర సంగమం" అనే ఈ ప్రత్యేక సంగీత సమ్మేళనం ఉగాది శుభసందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక సంగీతానుభూతిని అందించింది. శాస్త్రీయ సంగీతం, పాప్ మరియు ఫ్యూజన్ రంగాల్లో తన ప్రత్యేక శైలితో ఖ్యాతి పొందిన పద్మశ్రీ డ్రమ్స్ శివమణి తమ డ్రమ్స్ వాయిద్యంతో భక్తులను మైమరపించారు. పద్మశ్రీ డా. శంకర్ మహదేవన్ తన సుమధుర గాత్రంతో భక్తి గీతాలను ఆలపించి సంగీత ప్రియులను మైమరపించారు.శివమణి వాయిద్య రాగాలు, శంకర్ మహదేవన్ మధుర స్వర విన్యాసం కలసి తిరుమల అంతటా మారుమ్రోగుతూ భక్తులకు ఒక అపూర్వ సంగీతానుభూతిని అందించాయి. ఈ అద్భుత సంగీత సమ్మేళనం సంగీతాభిమానులకు శ్రవణానందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాద్యకారులు బి.వి. బాలసాయి (ఫ్లూట్), రాజేష్ (మాండలిన్), ఎంబర్ కణ్ణన్ (వయోలిన్), ప్రవీణ్ నారాయణన్ (తబల), శాశ్విన్ ఆళ్వార్ (కీబోర్డు) తమ ప్రతిభను ప్రదర్శించారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి కళాకారులను సత్కరించారు.

## చంద్రబాబుకు బాగా తెలుసు.. మంత్రి పదవిపై గంటా శ్రీనివాసరావు ఆసక్తికర వ్యాఖ్యలు



విశాఖపట్నం: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంత్రి పదవిపై స్పందించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఊహాగానాలు రావడంతో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి తనకు కొత్త కాదన్నారు గంటా శ్రీనివాసరావు. మంత్రి పదవిపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబుదని.. ఎప్పుడు, ఏ నిర్ణయం తీసుకోవాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా తెలుసన్నారు. కేబినెట్ విస్తరణ పేరుతో జరుగుతున్నది ప్రచారం మాత్రమే అన్నారు.మంత్రి పదవిపై మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి కొత్త కాదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు దానిపై నిర్ణయం తీసుకుంటారన్నారు. గంటా విశాఖలోని ఆశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయంలో ఉగాది సందర్భంగా పూజలు చేశారు. అనంతరం మంత్రివర్గ విస్తరణను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా.. శ్రీనివాసరావు స్పందించారు. చంద్రబాబు దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు.. ఆయనకు ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో బాగా తెలుసన్నారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని గంటా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణపై వినిపిస్తున్న వార్తలన్నీ ఊహాగానాలు మాత్రమే అన్నారు.గంటా శ్రీనివాసరావు విశాఖలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినాలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు.. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు గంటా శ్రీనివాసరావుతో పాటుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ కూడా హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గంటా శ్రీనివాసరావు సీనియర్ నేత.. ఆయన టీడీపీలో చేరి 1999లో అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచారు. 2004 ఎన్నికల్లో టీడీపీ తరఫున చోడవరం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009 ఎన్నికలకు ముందు గంటా శ్రీనివాసరావు ప్రజారాజ్యంలో చేరారు.. అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. అనంతరం ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కింది. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. అయితే రాష్ట్ర విభజనతో పాటుగా రాజకీయ పరిణామాలు మారడంతో గంటా శ్రీనివాసరావు 2014 ఎన్నికలకు ముందు తిరిగి టీడీపీలో చేరారు.గంటా శ్రీనివాసరావు 2014 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీచేసి విజయం సాధించారు.. మంత్రి పదవి కూడా దక్కింది. గంటా శ్రీనివాసరావు 2019 ఎన్నికల్లో భీమిలి బదులు విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. ఆయన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 2021లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయగా.. 2024 జనవరి 23న స్పీకర్ ఆమోదించిన సంగతి తెలిసిందే. గంటా శ్రీనివాసరావు 2024 ఎన్నికల్లో మళ్లీ నియోజకవర్గ?న్ని మార్చారు.. మళ్లీ భీమిలి నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాదించిన సంగతి తెలిసిందే. అయితే ఆయనకు మంత్రిగా అవకాశం దక్కలేదు. అయితే ఏపీలో త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో గంటా శ్రీనివాసరావుకు మంత్రిగా అవకాశం దక్కుతుందా అనే చర్చ జరుగుతోంది.

## ఐస్‌క్రీమ్ బండ్లు రాకుండా నిషేధం విధించిన గ్రామం.. రూ.5వేలు జరిమానా, ఓ విధంగా మంచి కారణమే

అమరావతి : పోలవరం జిల్లాలో ఓ ఊరి పెద్దలు తీసుకున్న నిర్ణయం ఆసక్తికరంగా మారింది. తమ ఊరిలోకి ఐస్‌క్రీమ్ విక్రయించే బండ్లు రావొద్దని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా వస్తే రూ.5వేల జరిమానా విధించనున్నారు. ఊరిలో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. గ్రామంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో బెల్ట్ షాపును కూడా ఊరిలో నుంచి తీసివేయించారు.ఏపీలో ఎండలు మండిపోతున్నాయి.. ఐస్‌క్రీమ్‌లకు గిరాకీ పెరిగింది. ప్రతి రోజూ గ్రామాల్లో ఐస్‌క్రీమ్‌లు విక్రయిస్తూ బండ్లు తిరుగుతుంటాయి.. పిల్లలు కూడా ఆ ఐస్‌క్రీమ్ తింటూ ఎంజాయ్ చేస్తుంటారు. అయితే ఓ ఊరిలో మాత్రం ఐస్‌క్రీమ్ బండ్లు వెళితే జనాలు ఒప్పుకోరు. ఒకవేళ ఎవరైనా ఐస్‌క్రీమ్ బండ్లతో గ్రామంలోకి వస్తే భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఊళ్లో ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేశారు. ఐస్‌క్రీమ్ బండ్లను గ్రామంలోనికి రానీయకపోవడానికి ఓ కారణంగా ఉందని చెబుతున్నారు.పోలవరం జిల్లా చింతూరు మండలం గూడూరుకు చెందినవారు తమ ఊళ్లోకి ఐస్‌క్రీం బండ్లు రాకూడదంటూ నిషేధం విధించారు. ఒకవేళ ఈ నిబంధనను ఎవరైనా ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని ఊరిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గతంలో గ్రామంలో మద్యం బెల్ట్ షాపు ఉండేది.. స్థానికులు, ఊరి పెద్దలు కలిసి ఆ షాపును తీసివేయించారు. అయితే తాజాగా ఐస్‌క్రీమ్ బండ్లపై కూడా ఊరి పెద్దలు ఓ తీర్మానం చేశారు. దీని వెనుక ఓ మంచి కారణమే ఉందని చెబుతున్నారు. ప్రజలు, పిల్లల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారట. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి గ్రామంలో ఐస్‌క్రీమ్‌లు విక్రయించడానికి వస్తే రూ.5వేలు జరిమానా తప్పదని గ్రామ పెద్దలు, స్థానికులు హెచ్చరించారు.కొంతమంది ఐస్‌క్రీమ్‌ను సొంతంగా తయారు చేస్తున్నారు.. వాటిని బండ్లలో తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఈ ఐస్‌క్రీమ్‌లు తిన్న పిల్లలకు దంత, జీర్ణపరమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయట.. ఆ




భయంతోనే గ్రామంలోకి ఐస్‌క్రీమ్‌లు రాకుండా నిషేధం విధించామని స్థానికులు చెబుతున్నారు. వీరు తయారు చేసే ఐస్‌క్రీమ్‌లలో ఏ పదార్థాలు, రసాయనాలు కలుపుతున్నారో తమకు తెలియదని.. ఊరిలోని పిల్లల ఆరోగ్యం కోసం గ్రామ పెద్దలు వారం క్రితం ఈ నిర్ణయం తీసుకున్నారని స్థానికులు అంటున్నారు. మొత్తం మీద గ్రామంలో పిల్లల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టకుని గ్రామ పెద్దలు తీసుకున్న నిర్ణయానికి స్థానికులు కూడా మద్దతు తెలిపారట. గూడూరు ఊరి పెద్దలు, ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.

# ఖమ్మం రోడ్లకు మహర్దశ.. 5 కీలక రహదారుల విస్తరణ, రూ.594 కోట్లు మంజూరు

ఖమ్మం : జిల్లాలో రూ.594 కోట్ల వ్యయంతో 100.82 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వైరా–జగ్గయ్యపేట, మధిర, బోనకల్ వంటి కీలక మార్గాలను నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయనున్నారు. హ్యామ్ మోడల్‌లో చేపట్టే ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో రవాణా వ్యవస్థ మెరుగుపడి పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. ఖమ్మం జిల్లా రూపురేఖలను మార్చేలా కీలక రహదారుల విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. జిల్లాలోని ఐదు ప్రధాన మార్గాల్లో సుమారు 100.82 కిలోమీటర్ల మేర రహదారుల విస్తరణ కోసం రూ.594 కోట్ల భారీ నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రదారుల విస్తరణ ప్రాజెక్టును 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' (నాామ్) పద్ధతిలో చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ భారీ రోడ్డు నెట్‌వర్క్ అభివృద్ధి వల్ల ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతం లభించనుందని అన్నారు. లమధిర నుంచి జిలుగుమాడు, ఆత్కూరు, కిష్టాపురం, సిరిపురం, కలకోట మీదుగా తూటికుంట్ల వరకు మొత్తం 13.50 కిలోమీటర్ల మేర రహదారిని 4 వరుసల రహదారిని రూ.81 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.

వైరా నుంచి జగ్గయ్యపేట వరకు హైదరాబాద్–విజయవాడ నేషనల్ హైవేను కలుపుతూ రూ.151.20 కోట్ల నిధులను కేటాయించారు.

ఖమ్మం నుంచి కొత్తూరు, దంసలాపురం, గాంధీనగరం, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి, జగన్నాథపురం, నాగులవంచ, ముష్టికుంట్ల మీదుగా బోనకల్ వరకు రూ.157.23 కోట్లతో 28.03 కిలోమీటర్ల మేర 4 వరుసల రహదారిగా అభివృద్ధి చేస్తారు.

మధిర నుంచి ఎల్లెందులపాడు, దెందుకూరు, మీనవోలు మీదుగా ఎర్రుపాలెం వరకు 18.40 కిలోమీటర్ల మేర 4 వరుసల రహదారి పనులను రూ.110.40 కోట్లతో చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.

బోనకల్ నుంచి ఆళ్లపాడు, రాయన్నపేట మీదుగా వంగవీడు వరకు మొత్తం 15.72 కిలోమీటర్ల మేర రూ.94.32 కోట్లతో నాలుగు వరుసలుగా తీర్చిదిద్దనున్నారు. ఖమ్మం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున రోడ్ల విస్తరణ చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారులను విస్తరించటం వల్ల వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం ఈజీ అవుతుందని, ప్రమాదాల రహిత ప్రయాణానికి వీలుంటుందని అంటున్నారు. త్వరలోనే ఈ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ముగించి, పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## వాహనదారులకు అలర్ట్.. చలాన్లు చెల్లించకపోతే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ ఫ్రీజ్..!



హైదరాబాద్:తెలంగాణలోని వాహనదారులకు అలర్ట్. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, పెండింగ్ చలాన్ల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉంటే డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఆర్సీ ఫ్రీజ్ చేయాలని నిర్ణయించింది. ఫిర్యాదుల పరిష్కారానికి ఆన్‌లైన్ గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీని ఏర్పాటు చేస్తూ.. చలాన్ల జారీ, చెల్లింపులకు నిర్దిష్ట గడువులతో కూడిన కొత్త ఎస్‌వోపీని రవాణా శాఖ అమలు చేయనుంది. వాహనదారులకు అలర్ట్. పెండింగ్ చలాన్లు చెల్లించకపోతే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ ఫ్రీజ్ అయ్యే ఛాన్సుంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను సీరియస్‌గా తీసుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ చలాన్ల వసూలు, వివాదాల పరిష్కారం కోసం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఇకపై ట్రాఫిక్ రూల్స్ పదేపదే అతిక్రమించినా, పెండింగ్‌లో ఉన్న చలాన్లను సకాలంలో చెల్లించకపోయినా మీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కార్డు (ఆర్సీ) ఫ్రీజ్ అయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు రవాణా శాఖ కఠిన నిబంధనలతో కూడిన నూతన విధానాన్ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. కేంద్ర మోటార్ వాహన నిబంధనలకు అనుగుణంగా జరిమానాలపై వచ్చే అభ్యంతరాలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా 'గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీ'ని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్ మరికొద్ది రోజుల్లోనే వెలువడనున్నట్లు రవాణాశాఖ వర్గాల నుంచి సమాచారం. ఈ కొత్త విధానం ప్రకారం.. ట్రాఫిక్ చలాన్లపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాహనదారులు కేవలం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే తమ ఫిర్యాదులను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు తావుండదు. పోలీసు శాఖకు సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్ వంటి ప్రధాన కమిషనరేట్లలో ట్రాఫిక్ డీసీపీలు, ఇతర జిల్లాల్లో ఎస్పీలు లేదా అదనపు ఎస్పీలు ఈ ఫిర్యాదులను పరిశీలిస్తారు. రవాణా శాఖ పరిధిలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, ఆర్టీవోలు గ్రీవెన్స్ అధికారులుగా వ్యవహరిస్తారు. సాంకేతిక లోపాలు, డేటా ఎంట్రీ పొరపాట్లు, వాహనం విక్రయించిన తర్వాత వచ్చే తప్పుడు చలాన్ల వంటి సమస్యలను ఈ అధికారులు నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తారు. చలాన్ల జారీ, పరిష్కార ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని నిర్ణయించింది. కెమెరా ఆధారిత చలాన్లను 3 రోజుల్లోగా, మాన్యువల్ చలాన్లను 15 రోజుల్లోగా వాహనదారులకు పంపాలి. చలాన్ అందిన 45 రోజుల్లోపు వాహనదారుడు జరిమానా చెల్లించాలి లేదా అభ్యంతరాన్ని దాఖలు చేయాలి. ఫిర్యాదు అందిన 30 రోజుల్లోపు అధికారులు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారు. ఒకవేళ అధికారుల నిర్ణయంతో ఏకీభవించకపోతే.. చలాన్ మొత్తంలో 50 శాతం చెల్లించి కోర్టును ఆశ్రయించే వెసులుబాటు కూడా కల్పించారు. కోర్టు నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయి. ఒక వాహనంపై ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు పెండింగ్‌లో ఉంటే.. ఆ సమాచారం నేరుగా రవాణా శాఖకు చేరుతుంది. వెంటనే సదరు వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ లేదా వాహన ఆర్సీని అధికారులు బ్లాక్ చేస్తారు. ఇలా బ్లాక్ అయిన పక్షంలో, ఆ వాహనానికి లేదా లైసెన్స్‌కు సంబంధించిన ఎటువంటి ఆర్టీఏ సేవలు పొందే అవకాశం ఉండదు. పెండింగ్ చలాన్లన్నీ చెల్లించిన తర్వాతే సేవలు తిరిగి పునరుద్ధరించబడతాయి. ఈ కఠిన నిబంధనల ద్వారా రహదారి భద్రతను మెరుగుపరచడంతో పాటు, వాహనదారుల్లో బాధ్యతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సర్కార్ స్పెషల్ ఫోకస్.. అలా ఉంటే ఇళ్లు వెనక్కి, ఖాళీ చేయాల్సిందే..!

హైదరాబాద్: హైదరాబాద్‌లో పేదలకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించని లబ్ధిదారులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మౌలిక సదుపాయాలు కల్పించినా.. ఇప్పటికీ ఇళ్లకు తాళం వేయటం లేదా అద్దెకు ఇచ్చిన 8 వేల మంది నుంచి ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని డిసైడ్ అయింది. ఆయా ఇళ్లను వెయిటింగ్ లిస్ట్‌లోని అర్హులైన పేదలకు ఇవ్వాలని నిర్ణయించింది. కాలనీల అభివృద్ధికి దుకాణాల వేలం, నిత్యావసరాల కోసం గల్లీ బజార్ల నిర్వహణ వంటి చర్యలు చేపడుతోంది. అర్హులైన పేదలకే సంక్షేమ ఫలాలు అందే విధంగా రేవంత్ సర్కార్ కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది. ఎటువంటి రాజకీయ వివక్షలకు తావులేకుండా అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలుచ చేపట్టింది. అందులో భాగంగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇళ్లు మంజూరైనప్పటికీ.. వాటిలో నివసించకుండా ఖాళీగా వదిలేసిన లబ్ధిదారుల నుంచి ఆ ఇళ్లను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు అలాంటి ఇళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. అర్హులై ఉండి, ఇందిరమ్మ ఇళ్లలో నివాసం ఉండని వారికి తొలుత నోటీసులు జారీ చేసి.. ఆ తర్వాత ఆ ఇళ్లను స్వాధీనం చేసుకుని ఇందిరమ్మ ఇళ్ల ఎల్–2 జాబితాలో ఉన్న ఇతర అర్హులైన పేదలకు కేటాయించనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 17 ప్రాంతాల్లో సుమారు 90 వేల ఇళ్లను నిర్మించి మూడేళ్ల క్రితమే లబ్ధిదారులకు అందజేశారు. అయితే నగర శివారు ప్రాంతాల్లో ఉండటం, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో దాదాపు 40 శాతం మంది లబ్ధిదారులు ఈ ఇళ్లలో ప్రస్తుతం నివాసం ఉండటం లేదు. గత రెండేళ్లుగా ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్, తాగునీరు, అనుసంధాన రహదారుల వంటి సౌకర్యాలను కల్పించినప్పటికీ ఇంకా 8 వేల మంది లబ్ధిదారులు తమ ఇళ్లను తాళం వేసి ఉంచినట్లు గుర్తించారు. అర్హులైన వేలాది మంది పేదలు ఇళ్ల కోసం ఎదురుచూస్తుంటే



కేటాయించిన ఇళ్లను నిరుపయోగంగా ఉంచడం సరికాదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెలాఖరులోపు ఖాళీగా ఉన్నా, లేదా అద్దెకు ఇచ్చిన ఇళ్ల స్వాధీన ప్రక్రియను పూర్తి చేసి, కొత్త లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయా కాలనీలను నివాసయోగ్యంగా మార్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. విద్యుత్ దీపాలు, తాగునీటి నల్లాలు బిగించే పనులను పగలు, రాత్రి తేడా లేకుండా పూర్తి చేస్తున్నారు. అలాగే, ఈ సముదాయాల్లో ఉన్న ఖాళీ దుకాణాలను బహిరంగ వేలం వేయాలని డిసైడ్ అయ్యారు. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని సదరు కాలనీల నిర్వహణ, అభివృద్ధి పనులకే వెచ్చించనున్నారు.

## హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు.. ఏఐ టెక్నాలజీతో ఉత్తరభాగం పనులు




హైదరాబాద్: హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 161.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసల రహదారిపై ఏఐ కెమెరాలు, అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇవి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడమే కాకుండా, ప్రమాదాల సమయంలో తక్షణ వైద్య సహాయం అందేలా పోలీసు, రవాణా శాఖలను అప్రమత్తం చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సగం తెలంగాణ జిల్లాలను కవర్ చేస్తూ సూపర్ గేమ్ ఛేంజర్‌గా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ఈ రహదారిని నిర్మిస్తుండగా.. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కేంద్రం జాతీయ నంబర్‌ను కూడా కేటాయించి పనుల కోసం టెండర్లు ఆహ్వానించింది. ఇక ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఏఐ టెక్నాలజీతో ఈ భాగం పనులు చేపట్టాలని సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే ఖమ్మం–దేవరపల్లి మధ్య నిర్మించిన యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ఏఐ ఆధారిత అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. ఈ క్రమంలో తెలంగాణలో ప్రారంభించనున్న కొత్త ఎన్‌హెచ్ఏఐ రహదారులకు ఇదే తరహా టెక్నాలజీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనుల్లో ఈ టెక్నాలజీ వినియోగించడంపై కేంద్రం ఫోకస్ సారించింది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తంగడ్‌పల్లి వరకు 161.5 కిలోమీటర్ల ఆరు వరుసలతో ఈ రహదారి నిర్మిస్తున్నారు. ఈ రహదారి వెంట ఏఐ ఆధారిత సాంకేతికతను వినియోగించడానికి ఎన్‌హెచ్ఏఐ తాజాగా ఏర్పాట్లు చేస్తోంది. దాంతో పాటుగా హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని 4నుంచి 6 వరుసలుగా మార్చడానికి ఇప్పటికే డీపీఆర్ సమర్పించారు. ఇందులో మొత్తం 232 కిలోమీటర్ల పొడవున సాంకేతికతను ఉపయోగించాలని డిసైడ్ అయ్యారు. ఇందులో భాగంగా అడ్వాన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా తెలంగాణ, ఏపీలోని పోలీసు, రవాణా శాఖలతో రోడ్డు భద్రతను అనుసంధానం చేస్తారు. హైదరాబాద్–నాగ్‌పూర్ మార్గంలోనూ కొత్త టెక్నాలజీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ పరిధిలో ఈ రహదారి మొత్తం 251 కిలోమీటర్ల మేర ఉండగా పూర్తిస్థాయిలో కొత్త సాంకేతిక పరిజ్ఞానం తీసుకురానున్నారు. ఈ ఏఐ టెక్నాలజీలో భాగంగా రహదారి వెంట అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు. ట్రాఫిక్ రూల్స్‌కు విరుద్ధంగా మితిమీరిన వేగంతో వాహనాలు వెళ్తే ఈ కెమెరాలు పట్టేస్తాయి. వెంటనే ఆ వాహనదారుడి అడ్రస్‌కు ఆటోమెటిక్‌గా చలాన్లు వెళ్తాయి. దాంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే అలర్ట్ కావటానికి వైద్య సహాయం అందించటానికి వీలు కలుగుతుంది.

## తెలంగాణ ప్రజలకు చల్లని కబురు..

హైదరాబాద్: తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ వర్షం హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ నగరంలోనూ పలు ప్రాంతాల్లో జల్లులు పడతాయన్నారు. తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. నేడు, రేపు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మరికొన్ని గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని చెప్పారు. నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, నిర్మల్, మెదక్ జిల్లాలో వర్షాలు కురుస్తాయన్నారు. ఈ జిల్లాల్లో ఉరుములతో పాటు పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అదే సమయంలో గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసింది. ఇప్పటికే ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాలలో వర్షం ప్రారంభం కాగా... ఉరుములు, మెరుపులతో వర్షం పడుతోంది. గురువారం (మార్చి 19) తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా వైరాలో 4 సెం.మీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్‌లో 4 సెం.మీ, జోగులాంబ గద్వాల జిల్లా ఐజలో 2 సెం.మీ, ఖమ్మం జిల్లా మధిరలో 1 సెం.మీ చొప్పున వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లోనూ జల్లులు కురిశాయి. అదే సమయంలో రానున్న మూడు రోజుల తర్వాత గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర పెరగనున్నట్లు ఐఎండీ హెచ్చరించింది. ఇక ఈ ఏడాది విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణంగా మార్చి మట్నదటి వారం నుంచి ఎండల తీవ్రత పెరుగుతుంది. కానీ ఈ ఏడాది మాత్రం ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడి భగభగలు మట్నదలయ్యాయి. మార్చి మట్నదటి వారానికే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకున్నాయి. మాడు పగిలే ఎండలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆ తర్వాత గత ఐదు రోజులుగా వాతవరణంలో అనుహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ద్రోణి ప్రభావంతో వాతావరణం ఆహ్లాదంగా మారిపోయింది.


## తెలంగాణ రైతులకు అలర్ట్.. మొక్కజొన్న కొనుగోళ్లు, మద్దతు ధర ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలో మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నేటి నుంచి (మార్చి 20) కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాకు రూ.2400 మద్దతు ధరతో తొలి విడతగా 12 జిల్లాల్లో 20 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. మొత్తం 8 లక్షల టన్నుల కొనుగోలుకు కేంద్రం అనుమతించగా.. రికార్డు స్థాయి దిగుబడి నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. తెలంగాణలో మట్నక్కజొన్న సాగు చేసిన రైతులకు అలర్ట్. రాష్ట్రంలో మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను నేటి నుంచి (మార్చి 20) ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను ఆదేశించింది. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా 11,21,494 ఎకరాల్లో అన్నదాతలు మొక్కజొన్న పంటను సాగుచేశారు. మట్నత్తం 29.79 లక్షల టన్నుల మేర దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇప్పటికే మొక్కజొన్న పంట మార్కెట్‌లోకి వస్తోంది. సాగు భారీఎత్తున ఉండడం, పలు ఇతర కారణాలతో మట్నక్కజొన్న పంట కొనుగోళ్లకు డిమాండ్ తగ్గింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధర ప్రకటించగా.. ప్రస్తుతం రూ.1,600 నుంచి రూ.1,800కు మాత్రమే రైతుల వద్ద నుంచి వ్యాపారులు కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మట్నక్కజొన్న పంట కొనుగోలుకు అనుమతించాలని కోరుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. మొత్తం 29 లక్షల టన్నుల మక్కల ఉత్పత్తికి గానూ 25 శాతం పరిమితి మేరకు 8 లక్షల టన్నుల కొనుగోళ్లకే కేంద్రం రెండ్రోజుల క్రితం సుముఖత తెలిపింది. ఈ పరిమితి దాటాక.. మద్దతు ధరకు కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం మొక్కజొన్నలు మార్కెట్‌కు తరలివస్తున్న 12 జిల్లాల్లో తొలుత 20 కొనుగోలు కేంద్రాలను నేడు మార్క్‌ఫెడ్ ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల్లో క్వింటా మట్నక్కజొన్న రూ.2,400 మద్దతు ధరకు కొనుగోలు చేయనుంది. ఆ తర్వాత ఇతర జిల్లాల్లోనూ దశల వారీగా కేంద్రాలను ఓపెన్ చేయనున్నారు. తెలంగాణలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ అన్నారు. ఇది రైతు నామ సంవత్సరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన ఉగాది



వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. రైతులు బాగున్నప్పుడే రాష్ట్రం సుఖశాంతులతో ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలేనని.. అందుకే రూ.2 లక్షల రుణమాఫీతో రైతులను రుణ విముక్తుల్ని చేశామని చెప్పారు. తెలంగాణలో రైతు రుణభారం అతి తక్కువగా ఉన్నట్లు కేంద్రం ఇటీవల ప్రకటించడం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. రైతుభరోసా కోసం రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని. ఈ నెల 22 నుంచి మళ్లీ మరోవిడత రైతు భరోసా ప్రారంభమవుతుందని అన్నారు. పంటకు గిట్టుబాటు ధరతోపాటు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. సాదాబైనామాల భూములపై త్వరలోనే రెవెన్యూ శాఖ పరిష్కారం చూపించబోతోందని చెప్పారు.

# New President Gets 99.9% Votes: Who Is He?



One of the most infamous names in global politics is that of Kim Jong Un who has been ruling North Korea for several decades now. In a tightly controlled electoral exercise, Kim Jong-un has once again secured an overwhelming mandate in North Korea's latest parliamentary elections, with official results showing 99.93 percent approval for state-backed candidates.The elections, held on March 15, 2026, were conducted to choose 687 members of the Supreme People's Assembly, the country's legislature. According to state media, voter turnout stood at an extraordinary 99.99 percent, reflecting what authorities described as strong public support for the ruling system.However, international observers continue to question the credibility of the process. In North Korea, each constituency features only one pre-approved candidate, leaving voters with the limited choice of either endorsing or rejecting that individual.This structure effectively eliminates electoral competition and ensures near-unanimous outcomes. Interestingly, the latest results revealed that 0.07 percent of voters rejected the candidates, marking a rare instance of recorded dissent. Reports suggest that such opposing votes had not been officially acknowledged in decades, making this a notable, though extremely small, deviation.The results have triggered widespread discussion online, with many questioning who the small fraction of dissenting voters might be, given the country's strict political environment.

## What's US Digital Tariff Ban? How It Affects India?

It is already known that the Indian economy is largely dependent on the United States for the larger portion of international revenue generation. Now, United States has intensified its push for a permanent global ban on digital tariffs, placing India at the center of a growing trade disagreement ahead of the upcoming World Trade Organization ministerial meeting.At a recent Congressional hearing, US lawmakers stressed that extending the long standing moratorium on customs duties for electronic transmissions remains a top priority. This rule, in place since 1998, prevents countries from imposing taxes on digital goods such as software, data, and online services.However, India has emerged as a key obstacle to this proposal. Reports indicate that New Delhi is resisting the move and linking its support to broader demands, including issues related to farm subsidies and public stockholding policies.American experts have warned that failure to extend the moratorium could significantly increase the cost of global digital trade and disrupt exports. Some estimates suggest exports could drop by around 1 percent if tariffs are introduced.Interestingly, the US also cautioned that India itself could face serious consequences. With the digital sector contributing nearly 11 percent to India's GDP, any disruption in digital trade flows could impact key industries like data services and semiconductors.Despite the disagreement, US lawmakers acknowledged India's importance as a strategic partner, particularly in emerging sectors like artificial intelligence and clean energy, signaling that negotiations are likely to continue.

# Huge Drop in H1B Applications: What's Up?

It is already known that United States, president Donald Trump has been firmly working against the international immigration population. His primary aim has been to cut down on the venue generation screams for the immigration population.Reportedly, the United States is witnessing a sharp decline in H 1B visa petitions, following the introduction of a massive 100000 dollar surcharge on new applications.The policy, introduced in September 2025, appears to have significantly impacted hiring patterns, according to data from the US Citizenship and Immigration Services.Officials have confirmed that the number of petitions has dropped notably in recent months, with many employers unwilling to bear the steep additional cost. The surcharge applies only to new H 1B applications and is over and above the existing visa processing fees.Reports indicate that companies, especially small and mid sized firms, are either delaying hiring plans or completely halting international recruitment. Instead, many are now focusing on hiring workers already present in the United States to avoid paying the extra fee.The financial impact is also becoming evident. While the government collected around 8.5 million dollars through the surcharge, it simultaneously lost nearly 28 million dollars




from the drop in regular visa filings, highlighting a major slowdown in demand.Experts believe this trend could have long term consequences, particularly for Indian tech professionals who form a large share of H 1B applicants. With rising costs and uncertainty, many are now exploring alternative destinations or remote work opportunities, signaling a shift in the global talent landscape.

# Nara Family Hero Entering Politics Soon?



It is already known that the Nara family produced one of the finest politicians in India in the form of Chandrababu Naidu. In this horizon, another member of the family sustained prominence in the film industry, and he is the nephew of Chandrababu, Nara Rohit.Now, Nara Rohit has made interesting comments about his political entry, creating buzz in Andhra Pradesh political circles. The actor, who comes from the influential Nara family, stated that he will definitely enter active politics in the future, but not immediately.Speaking during a recent public interaction, Rohit clarified that he has clear intentions to step into direct politics at the right time. He emphasized that while politics is part of his background and legacy, he is currently focused on his film career and wants to continue entertaining audiences with meaningful cinema.Rohit's remarks came during events held in his native village, where he also paid tribute to his father. His statement has sparked fresh discussions, especially considering his close association with political leaders like Nara Lokesh and the larger Nara family's strong presence in Andhra Pradesh politics.Over the years, there have been repeated speculations about Rohit joining active politics, particularly during election periods. With his latest statement, he has now confirmed his intent, though he stopped short of giving a timeline.For now, Rohit appears to be balancing his political aspirations with his commitments to cinema, leaving fans and political observers waiting for his next move.

# Leaving USA? Get Rs 2.5 Lakh Bonus From Government!

The United States of America administration has been going particularly hard against the illegal immigration population. And now the latest developments are suggesting that the administration is taking further steps to enhance the operation.The United States government has introduced a new policy offering a financial incentive to undocumented immigrants to voluntarily leave the country, sparking global attention.Under this initiative, illegal immigrants who choose to self deport will receive an exit bonus of 2,600 US dollars, along with a free flight back to their home country. This roughly converts to ?2.6 lakhs in financial incentives for leaving the country along with a free flight ticket.The programme, known as Project Homecoming, is being implemented by the Department of Homeland Security as part of a broader strategy to reduce illegal immigration in a cost effective and non confrontational way.Migrants can register through the CBP Home mobile application, where they submit their details and request assistance for departure.Officials say the scheme allows individuals to return home without facing arrest, detention, or legal penalties, making it a





more humane alternative compared to forced deportation. At the same time, the government also aims to cut costs, as voluntary departures are significantly cheaper than traditional deportation processes.The initiative has been widely promoted through social media campaigns featuring global landmarks, including India's Taj Mahal, to attract migrants from various countries.

# Alliance Before Elections: What's Vijay's Word?



Thalapathy Vijay, who was one of the biggest names in Tamil cinema is venturing into Tamil Nadu politics now on behalf of his TVK party. In the meanwhile, there have been several discussions about the possible alliances of this party.A strong political message has been delivered by Thalapathy Vijay ahead of the Tamil Nadu Assembly elections, putting an end to ongoing speculation about alliances.Vijay made it clear that there is no possibility of joining the National Democratic Alliance. He firmly stated that his party will not enter into alliances with any other political parties and will instead contest the elections independently. Addressing the rumors circulating in political circles, Vijay dismissed claims of tie ups with various parties as completely false. He alleged that certain individuals are deliberately spreading misinformation about possible alliances with different parties and urged people not to believe such propaganda. This clear stance is expected to influence the political dynamics in Tamil Nadu, where alliances often play a crucial role in elections. By choosing to go solo, Vijay is positioning his party as an independent force, relying on its own strength and public support rather than coalition politics.With this announcement, the focus now shifts to how other parties will respond and how the electoral battle in Tamil Nadu will shape up in the coming months.

## US Green Card: India Needs 134 Years, Pakistan Needs 2!



The United States migration has virtually abrupt the green card system in the country in order to avoid the aspect of permanent residence of the immigration population.A recent report has highlighted the massive disparity in US Green Card waiting times, especially impacting Indian applicants.According to current data, Indians applying under employment based categories like EB 2 and EB 3 could face an extreme wait time of up to 134 years, effectively making it impossible for many to receive permanent residency within their lifetime.In sharp contrast, applicants from countries such as Pakistan and Somalia reportedly face a waiting period of less than two years for similar Green Cards. This stark difference has sparked widespread debate about fairness in the US immigration system.The primary reason behind this imbalance is the per country cap rule, which limits each nation to about 7 percent of the total employment based Green Cards issued annually. Due to the huge number of applicants from India, this quota gets exhausted quickly, leading to an enormous backlog.Estimates suggest that over one million Indians are currently stuck in this queue, with demand far exceeding the limited number of visas available each year.While recent visa bulletins show slight forward movement in priority dates, experts say it does little to ease the long term crisis. The situation continues to be a major concern for Indian professionals, especially those working in the US on H 1B visas, who remain stuck in long waiting cycles for permanent residency.

# Another Twist: Telangana Brings Back Parking Fee?




Over the last couple of months, Telangana theatres have been contradicted by public opinion against the imposition of vehicle parking fees. Telangana High Court has intervened in this matter and let us have a look into the same.The Telangana High Court has granted relief to single screen and standalone cinema theatres across the state by staying an earlier order that had prevented them from collecting parking fees.The case was argued by advocates S. Niranjan Reddy and Sirgapoor Sahil Reddy on behalf of theatre owners. They contended that the previous order, which suspended the collection of parking fees, was issued without hearing the affected parties, particularly the theatre owners.After considering the arguments, the High Court observed that the original petition was filed against parking fees being charged by a single theatre.Therefore, the broader order suspending the Government Order could not be applied universally to all theatres. The court clarified that such a restriction must be limited only to the theatre involved in the petition.With this clarification, the High Court effectively allowed all single screen theatres in Telangana to resume collecting parking fees. The restriction will now apply only to Asian Konark Theatre, which was directly linked to the case.This interim relief brings significant clarity for theatre owners across the state, while the legal proceedings on the issue are expected to continue.

# Shocking Tragedy: 3 Indians Killed In Canada!



Canada has been one of the most popular destinations for the Indian community in recent years after United States. But now we are hearing something shocking regarding an accident in involving Indian community in Canada.A series of shocking incidents in Canada has led to the deaths of three Indian nationals within just one week, creating fear among the Indian community and raising serious concerns.The victims have been identified as Gurkirat Singh Manocha, Devinder Singh, and Birinder Singh, all killed in separate incidents across different provinces.The most brutal case involved Gurkirat Singh Manocha, a 23 year old student from Madhya Pradesh, who was pursuing higher studies in British Columbia. He was allegedly attacked by a group of 10 to 12 youths after a dispute and was later run over by a vehicle. He succumbed to severe injuries in hospital.In another incident, Devinder Singh, a 30 year old cab driver, was shot dead in Saskatchewan. Reports suggest the attacker was targeting someone else, but the bullet struck Devinder, killing him on the spot.The third victim, Birinder Singh, aged 22, was killed under suspicious circumstances in Alberta. Police have launched an investigation, but details surrounding his death remain unclear.Authorities in Canada have initiated multiple investigations into these incidents. While officials have not confirmed any specific motive, the back to back killings have triggered panic among Indian students and workers, with many fearing for their safety in the country.


# Another Shocking Moment For Indian Folk In USA ?



It is already known that the Indian community has been facing lot of challenge in the United States due to the immigration policies. Certain activities carried out by the Indian community individuals have resulted in further detrimental consequences.The remarkable rise of the Indian community in the United States, often celebrated as a model success story, is now facing an uncomfortable and troubling counter-narrative.While Indian Americans have built a strong reputation in technology, business, medicine, and academia, recent developments suggest that this success is also attracting growing scrutiny and backlash.Indian Americans, though a small minority, have had a disproportionately large impact on the US economy and innovation ecosystem.From leading major corporations to contributing significantly to tax revenues and job creation, the community has become one of the most influential immigrant groups in the country.However, this very success is now being viewed through a different lens. Reports indicate a rise in negative sentiment, particularly on social media, where sections of users accuse Indians of dominating opportunities unfairly. In some cases, this rhetoric has escalated into open hostility and calls for exclusion.At the same time, internal challenges are also emerging. Issues like caste bias, religious divisions, and ideological differences within the diaspora are increasingly visible, complicating the community's public image and unity.The result is a paradox. On one hand, Indian Americans symbolize the American Dream through hard work and achievement. On the other, their visibility and rapid rise are making them targets of resentment and criticism.This evolving situation highlights a critical phase for the Indian diaspora, where success alone is no longer enough. How the community navigates external backlash and internal divisions will likely shape its future standing in the United States.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# కమిన్స్ బాటలోనే మిచెల్ స్టార్క్!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్, ఆస్ట్రేలియా క్రికెటర్ మిచెల్ స్టార్క్.. ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా స్టార్క్ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా కఠిన వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. దాంతో గాయాలతో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, జోష్ హజెల్ వుడ్ తరహాలోనే ఐపీఎల్ 2026 ఆరంభ మ్యాచ్‌లకు కమిన్స్ దూరంగా ఉండనున్నాడు. గతేడాదిగా మిచెల్ స్టార్క్‌పై తీవ్ర పనిభారం పడిందని క్రికెట్ ఆస్ట్రేలియా వర్గాలు తెలిపాయి. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడు. బిగ్‌బాష్ లీగ్‌లోనూ అద్భుత బౌలింగ్‌తో మెరిశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక బంతులు విసిరిన బౌలర్ల జాబితాలో ముందున్నాడు. టీ20ల్లో వేసేది నాలుగు ఓవర్లే అయినా.. ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది.కొత్త బంతితో అద్భుతాలు చేసే స్టార్క్‌పై వర్క్‌లోడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అందుకే రాబోయే రోజుల్లో రిటర్న్ టు ప్లే ప్రొటోకాల్స్‌ను అనుసరించి క్రికెట్ ఆస్ట్రేలియా అనుమతి ఇవ్వనుంది. దాంతో తొలి వారంలో మ్యాచ్‌లకు అతను దూరమయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయని క్రికెటర్ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ టీ20లకు గతేడాది వీడ్కోలు పలికిన స్టార్క్.. టెస్ట్‌లు, వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ ఆడుతున్నాడు.మిచెట్ స్టార్క్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.11.75 కోట్లకు సొంతం చేసుకుంది. ఆసీస్ ప్లేయర్లలో కమిన్స్, హేజిల్‌వుడ్ సైతం ఆరంభ ఐపీఎల్ మ్యాచ్‌లకు దూరం అవ్వగా.. ఎల్లిస్ ఈ సీజన్ మొత్తానికే దూరమయ్యాడు.ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్, సన్‌రైజర్స్ ప్లేయర్ జాక్ ఎడ్వర్డ్స్ కూడా ఈ సీజన్ మొత్తానికి దూరం కానున్నాడని వార్తలు వచ్చాయి.

# ధోనీ 10 బంతుల్లో 30 పరుగులు చేయలేడు: కైఫ్



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించడం సరికాదని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా ధోనీని కేవలం బ్యాటింగ్‌కు పరిమితం చేయడం అర్థరహితమన్నాడు. ధోనీ ఒకప్పటిలా 10 బంతుల్లో 30 పరుగులు చేయలేడని స్పష్టం చేశాడు.సంజూ శాంసన్ ఉన్నప్పటికీ ధోనీని వికెట్ కీపర్‌గా ఉపయోగించుకోవాలని సూచించాడు. వికెట్ల వెనుక ఉండి బౌలర్లను గైడ్ చేయడం, ఫీల్డ్ సెట్ చేయడం వంటి పనుల్లో ధోనీకి ఎవరూ సాటి లేరని, అదే జట్టుకు అతిపెద్ద బలం అని కైఫ్ అభిప్రాయపడ్డాడు.తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ పాత్ర గురించి మాట్లాడిన కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ధోనీని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించాలనే వాదనకు నేను వ్యతిరేకం. అలా చేయడం వల్ల జట్టుకు పెద్ద ప్రయోజనం ఉండదు. . ధోనీ 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. కేవలం 6 నుంచి 12 బంతులు ఆడేందుకు ధోనీని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించడం సరికాదు.అతను ఇప్పటికే 20 ఓవర్ల పాటు వికెట్ కీపింగ్ చేస్తున్నాడు. 20 ఓవర్ల పాటు వికెట్ల వెనుక ఉండి బౌలర్లను గైడ్ చేయడం, ఫీల్డ్ సెట్ చేయడం వంటి పనుల్లో ధోనీకి ఎవరూ సాటి లేరు. ముఖ్యంగా రుతురాజ్ గైక్వాడ్‌కు ధోనీ అండగా ఉంటాడు. ఒత్తిడిలో ఉన్నప్పుడు గైక్వాడ్‌కు మద్దతుగా నిర్ణయాలు తీసుకుంటాడు. కెప్టెన్‌గా గైక్వాడ్ రాణిస్తున్నా.. ధోనీ ఉన్నంత కాలం నిర్ణయాలన్ని అతనే తీసుకుంటాడు. సంజూ శాంసన్ జట్టులోకి వచ్చినప్పటికీ ధోనీ ఉన్నంత వరకు అతనితోనే వికెట్ కీపింగ్ చేయించాలి. సంజూను ఒక ఫీల్డర్‌గా వాడుకుంటూ.. ధోనీ వారుసుడిగా సిద్దం చేయాలి.అయితే ఐపీఎల్ మినహా ధోనీ మరే టోర్నీ ఆడటం లేదు. ధోనీని కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితం చేయడం సరికాదు. ఎందుకంటే ధోనీ ఏడాది పొడవునా క్రికెట్ ఆడడు.గతంలోలా 10 బంతుల్లో 30 పరుగులు చేయలేడు. ఒకవేళ చేసినా.. ప్రతీ మ్యాచ్‌లో రాణించడం కష్టం. గతేడాది తరహాలో ఒకటి, రెండు మ్యాచ్‌ల్లో మెరుపులు మెరిపించవచ్చు. కానీ నిలకడగా మాత్రం పరుగులు చేయలేడు.ధోనీకి ఇదే చివరి సీజన్ కావచ్చు. అయితే ప్రతీ ఏడాది ఈ మాట వింటూనే ఉన్నాం. కానీ ఈ ఏడాది అతను ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. అయితే ఈ విషయాన్ని కచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే ధోనీ తన ప్రణాళికలను అస్సలు బయటపెట్టడు. ఆఖరి వరకు వేచిచూస్తాడు. ధోనీ ప్రణాళిక తమకు తెలియదని సీఎస్‌కే సీఈఓ విశ్వనాథన్ కూడా చాలా సార్లు చెప్పారు. అతను ఆడుతాడా? లేదా ఆటలో కొనసాగుతాడా? అనేది ధోనీకి మాత్రమే తెలుసు.'అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ధోనీ మొత్తం 14 మ్యాచ్‌లు ఆడి 135.17 స్ట్రైక్‌రేట్‌తో 196 పరుగులు చేశాడు.ఓవరాల్‌గా ఇప్పటి వరకు 278 మ్యాచ్‌లు ఆడి 24 హాఫ్ సెంచరీలతో 38.30 సగటు, 137.45 స్ట్రైక్‌రేట్‌తో 5439 పరుగులు చేశాడు.


# లైట్ గ్రీన్ డ్రెస్ లో మృణాల్ ఠాకూర్ కిల్లర్ లుక్స్.. ఫ్యాన్స్ ఫిదా అవుతున్న ఫోటోలు!



టాలీవుడ్ 'సీతమ్మ' మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది! తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో లైట్ గ్రీన్ కలర్ హాట్ డ్రెస్సులో కిల్లర్ లుక్స్‌తో మెరిసిపోతూ అభిమానుల మనసు దోచుకుంటోంది. ముఖ్యంగా తన నెయిల్ కలర్ హైలైట్ అయ్యేలా ఆమె ఇచ్చిన స్టయిలిష్ పోజులు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. అటు 'సీతారామం' వంటి క్లాసిక్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంటూనే, ఇటు గ్లామర్ డోస్ పెంచుతూ నెటిజన్లకు ఫుల్ వైబ్స్ ఇస్తోంది ఈ బ్యూటీ.ఆ విశేషాలు చూద్దాం..మృణాల్ ఠాకూర్ అంటేనే ఒక క్లాస్ అండ్ మాస్ కాంబినేషన్. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో లైట్ గ్రీన్ కలర్ హాట్ డ్రెస్సులో కనిపిస్తోంది. తన డ్రెస్సుకి తగ్గట్టుగా నెయిల్ పాలిష్‌ను హైలైట్ చేస్తూ ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే ఎవరైనా సరే 'వావ్' అనాల్సిందే. "ఫుల్ ఆఫ్ ఫంక్" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఈ ఫోటోలకు పక్కాగా సెట్ అయింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు రకరకాల కామెంట్లతో మృణాల్ అందాన్ని ఆకాశానికెత్తేస్తున్నారు.మృణాల్‌కు తెలుగు ప్రేక్షకులతో ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'సీతారామం' సినిమా ఆమె కెరీర్‌నే మార్చేసింది. ఆ సినిమాలో సీతగా ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు ఫిలింఫేర్ అవార్డు కూడా దక్కింది. ఆ తర్వాత నానితో 'హాయ్ నాన్న', విజయ్ దేవరకొండతో 'ఫ్యామిలీ స్టార్' చిత్రాల్లో నటించి బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనకు సాటిలేరని ఈ ముద్దుగుమ్మ నిరూపించుకుంది.ప్రస్తుతం మృణాల్ చేతిలో క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో ముఖ్యంగా అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' పై భారీ అంచనాలు ఉన్నాయి. యాక్షన్ మరియు రొమాన్స్ కలగలిసిన ఈ సినిమాలో మృణాల్ పాత్ర చాలా కొత్తగా ఉంటుందని టాక్. ఇక ఇప్పటికే విడుదలైన పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీని పెంచేశాయి. ఈ సినిమాతో మృణాల్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.మృణాల్ కేవలం సినిమాలతోనే కాదు, సోషల్ మీడియాలో తన పర్సనల్ లైఫ్ మరియు ఫోటోషూట్లతో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. లేటెస్ట్ ఫోటోషూట్ చూస్తుంటే ఆమె స్టైల్ ఐకాన్‌గా మారుతోందని అర్థమవుతోంది. ట్రెండీ వేర్ అయినా, ట్రెడిషనల్ లుక్ అయినా మృణాల్ తనదైన శైలిలో మెప్పిస్తుంది. ఇక అందుకే ఈ లైట్ గ్రీన్ డ్రెస్ ఫోటోలు ఇప్పుడు ట్రెండింగ్‌లో నిలిచాయి. తన ఫాలోయింగ్‌ను రోజురోజుకీ పెంచుకుంటూ టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది.మొత్తానికి మృణాల్ ఠాకూర్ తన అందం, అభినయంతో తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అటు గ్లామర్ ఫోటోషూట్లు, ఇటు వెయిట్ ఉన్న క్యారెక్టర్లు చేస్తూ అందరినీ అలరిస్తోంది. 'డెకాయిట్' మూవీతో ఆమె మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

# అమెజాన్ ప్రైమ్ ఈవెంట్ లో పూజా హెగ్డే.. ఫ్యాన్ నుంచి ఊహించని ప్రశ్న!

కరోనా వచ్చిన తర్వాత థియేటర్ల కంటే ఓటీటీలకే ఎక్కువ ప్రయారిటీ లభిస్తోంది. ముఖ్యంగా థియేటర్లలో సినిమాలు చూడలేని చాలామంది ఓటీటీలలో సినిమాలు చూస్తూ వాటికి మంచి రేటింగ్ కూడా అందిస్తున్నారు . ఈ క్రమంలోనే అటు ఓటిటి ప్లాట్ఫార్మ్ కూడా మంచి మంచి సినిమాలు, సీరీస్ లతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది అటు ఓటిటి దిగ్గజం నెట్ ఫ్లిక్స్ భారీ చిత్రాలు, వెబ్ సిరీస్ లను ప్రకటించగా ఇటు అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా ఈ ఏడాది స్ట్రీమింగ్ కాబోయే సినిమాలు, వెబ్ సిరీస్ లను అనౌన్స్ చేసింది. ఈ మేరకు ఒక ఈవెంట్ ను కూడా నిర్వహించింది. ఇందులో చాలా మంది సెలబ్రిటీలు సందడి చేశారు.గతంలో మునుపెన్నడూ లేని విధంగా అతిపెద్ద కంటెంట్ స్లేట్ ను ప్రకటించింది. ప్రముఖ ఓటిటి ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ముంబైలో జరిగిన 'ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ 2026' ఈవెంట్ లో భాగంగా సుమారుగా 55 పైగా ఒరిజినల్ సిరీస్ లు, సినిమాలు, థియేటర్ మూవీస్ ను అధికారికంగా ఆవిష్కరించింది. అటు తెలుగుతోపాటు తమిళ్, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ ప్రాజెక్టులు విభిన్న జానర్లలో ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచడానికి సిద్ధమైపోయాయి.ఇకపోతే ఈ ఈవెంట్ కు సెలబ్రిటీలందరూ తమ ఇన్స్టాగ్రామ్ వేదికగా హైప్ క్రియేట్ పెంచిన విషయం తెలిసిందే. ఇక ఎట్టకేలకు ఆ ఈవెంట్ కూడా ఘనంగా నిన్న జరిగింది. అయితే ఈ కార్యక్రమంలో మెరిసిన కొంతమంది తారలు అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వారిలో పూజా హెగ్డే కూడా ఒకరు. ఇకపోతే ఇక్కడ వైట్ , లైట్ స్కై బ్లూ కలర్ కాంబినేషన్లో తన డ్రెస్ తో అందరిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ఈవెంట్ కి హాజరవుతున్న క్రమంలోనే అక్కడున్న అభిమానులు, కెమెరామెన్స్ ఈమెను ఫోటోలు తీసే ప్రయత్నం చేశారు.. అయితే ఆ సమయంలో ఒక అభిమాని మిమ్మల్ని కలవాలి అని అడగగా ఆమె రండి అని పిలిచింది. అంతలోపే పెళ్లి అని అడగడంతో పెళ్ళా అంటూ హిందీలో అడుగుతూ నవ్వుకుంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయింది పూజా హెగ్డే.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.2010లో విశ్వసుందరి పోటీలకు భారతదేశం నుంచి ఎంపిక కోసం జరిగిన అందాల పోటీలో రెండవ స్థానంలో నిలిచిన ఈమె 2012లో వచ్చిన తమిళ చిత్రం ముగమూడీ అనే సినిమాతో సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఇక 2014లో ముకుంద సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న పూజా హెగ్డే ఒక లైలా కోసం అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఇక ఆ తర్వాత పలు చిత్రాలలో నటించి ప్రస్తుతం తెలుగులో మళ్లీ సరైన అవకాశం కోసం ఎదురుచూస్తోంది ఈ ముద్దుగుమ్మ.



# ఈ ముద్దుగుమ్మను గుర్తు పట్టారా?



తెలుగు ప్రేక్షకులకు నైరా ఎం బెనర్జీ అంటే వెంటనే గుర్తుకు రాకపోవచ్చు. కానీ హీరోయిన్ మధురిమ అంటే మాత్రం వెంటనే గుర్తుకు వస్తుంది. తెలుగులో పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు హీరోయిన్‌గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా పలు సినిమాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. హీరోయిన్‌గా ఈమెకు సాలిడ్ హిట్ పడక పోవడంతో అదృష్టం కలిసి రాలేదు. ఇండస్ట్రీలో లాంగ్ టైమ్ స్టార్‌డం కలిగి ఉండే అవకాశం కేవలం సక్సెస్‌తోనే దక్కుతుంది అనే విషయం మధురిమ విషయంలో మరోసారి నిరూపితం అయ్యింది. ఆకట్టుకునే అందంతో పాటు, నటన ప్రతిభ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాకపోవడంతో ఇండస్ట్రీలో పెద్ద పెద్ద విజయాలను సొంతం చేసుకోలేక పోయింది. దాంతో పెద్ద సినిమాల్లో, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడంలో విఫలం అయింది. అయితే ఇప్పటికీ ఈమె ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.దాదాపు రెండు దశాబ్దాల క్రితం తెలుగు ప్రేక్షకులకు ఆ ఒక్కడు సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా కూడా మధురిమ కి తెలుగు ప్రేక్షకుల ఆదరణ లభించింది. దాంతో ఈమెకు ఇండస్ట్రీలో పలు సినిమాల్లో నటించే అవకాశం దక్కింది. హీరోయిన్‌గా ఈ అమ్మడు మళ్లీ బిజీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దాదాపు అయిదు ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ ఏడాది ఆరంభంలో ఒక హిందీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన కొత్త సినిమా ఆఫర్ల కోసం ఎదురు చూస్తూనే ఉంది. ఇప్పటికే ఒకటి రెండు సినిమాలు చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వస్తున్నాయి. కేవలం హీరోయిన్‌గానే కాకుండా మంచి పాత్రలతో వస్తే ఎలాంటి సినిమాలో అయినా నటించేందుకు ఓకే అన్నట్లుగా ఈమె ఉందట. అందుకే ఈ మధ్య వరుసగా ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది.తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ ఫోటోలతో పాటు 'నిజం చెప్పండి.. నేను చూడ్డానికి కూల్‌గా ఉన్నానా లేదంటే గందరగోళంగా ఉన్నానా?' అంటూ ప్రశ్నిస్తూ ఈ అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలు చూసిన చాలా మంది చాలా కూల్‌గా అందంగా ఉన్నారు. మీరు లోపల ఎంత గందరగోళంగా ఉన్నారో తెలియదు, కానీ బయటకు మాత్రం చాలా అందంగా కూల్‌గా కనిపిస్తున్నారు అంటూ కొందరు కామెంట్ చేశారు. మొత్తానికి మధురిమ ఈ కొత్త ఫోటోలు ఆమెను మరోసారి వార్తల్లో నిలిచాయి. అంతే కాకుండా ఇండస్ట్రీ దృష్టిని ఆమె ఆకర్షించడంలోనూ సక్సెస్ అయిందని చెప్పాలి. చాలా కూల్ అండ్ స్టైలిష్ లుక్‌లో మధురిమ ఆకట్టుకుంది. అందమైన మధురిమ మరోసారి హీరోయిన్‌గా బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆమెకు మళ్లీ మునుపటి రోజులు వచ్చేనా అనేది చూడాలి.వైట్ కలర్ ఔట్ ఫిట్ లో డిఫరెంట్ లైటింగ్‌లో మధురిమ మరింత అందంగా కనిపిస్తోంది. నాలుగు పదుల వయసుకు చేరువ అయినా ఇంతటి అందం ఎలా సాధ్యం అంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడం వల్లే ఇండస్ట్రీలో ఇప్పటికీ ఈమెను గుర్తిస్తున్నారు. ఆ గుర్తింపును ఉపయోగించుకుని మధురిమ నటిగా మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. గతంతో పోల్చితే ఇప్పుడు పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ఓటీటీ వెబ్ సిరీస్‌లు అంటూ ప్రేక్షకులు కొత్త వినోద మార్గంను ఎంపిక చేసుకుంటున్నారు. అక్కడ ఈమె తన అవకాశాలను ప్రయత్నిస్తే తప్పకుండా హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి అనేది విశ్లేషకుల మాట. త్వరలోనే మధురిమ తెలుగులోనూ ఏదో ఒక పాత్రతో ప్రేక్షకుల ముందుకు వస్తుందేమో చూడాలి. తెలుగులో ఈమె చివరిగా పదేళ్ల క్రితం నాగ చైతన్య నటించిన దోచేయ్ సినిమాలో కనిపించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM